https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారధ్యంలో
చాటింపు
తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 45 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం,నవంబర్,15, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఎన్నికలు

విశ్వకర్మ జేఏసీ చైర్మన్‌గా దేవరకొండ కాళిదాస్





హైదరాబాద్ (డీకే చాటింపు), నవంబరు 14: విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ చైర్మన్‌గా ప్రముఖ జర్నలిస్ట్, పారిశ్రామికవేత్త దేవరకొండ కాళిదాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జేఏసీ రాష్ట్ర స్థాయి ఎన్నికలు జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా బైరోజు వీరశేఖరా చారి, కోశాధికారిగా బి.రాజమౌళి చారిలు ఎంపికయ్యారు. వైస్-చైర్మన్లుగా మల్లయ్య, అడ్లూరి రవీంద్రాచారి, పెందోట శ్రీనివాస్, సీహెచ్.ఉపేందర్, జి.ఉమారాణి, కార్యదర్శులుగా ఎం.జీవన్ కుమార్, డాక్టర్ శ్యామ్‌సుందర్, సదానందం శ్రీమంతుల, మహారాజ రవీంద్రాచారి, ముత్తోజు మధు చారి, సంయుక్త కార్యదర్శులుగా ఎ.రఘువీర్, వడ్ల శేఖర్, ఆర్.శ్రీనివాస్, బి.మోహన్‌రావు, ఆర్.వి.లక్ష్మి, ఈసీ మెంబర్లుగా డాక్టర్ రవీంద్రాచారి, బానాల వీరబ్రహ్మచారి, పి.రామలింగా చారి, ఎస్.గోవర్ధన్ చారి, పూసాల శ్రీనివాస్, రావుల నరేష్, రవికిరణ్, కంది రవిలు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు జగదీశ్వర్, శంకరయ్యలు ప్రకటించారు. జర్నలిజం రంగంలో విశేష అనుభవం కలిగిన కాళిదాస్‌కు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడంపై విశ్వకర్మ పెద్దలు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ... అభినందనలు తెలియజేశారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ సంఘాలను సమన్వయం చేస్తూ జేఏసీని బలోపేతం చేయడం, సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన ముందున్న బాధ్యతలు అని కాళిదాస్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 15 లక్షల మంది వరకు ఉన్న విశ్వకర్మలకు రాజ్యాధికారంలో వాటా దక్కించుకునేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ఆయన వెల్లడించారు.



కోస్తాంధ్రకు తుపాను హెచ్చరిక..
18 నుంచి భారీ వర్షాలు!



హైదరాబాద్,నవంబర్,14: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడుతూ కోస్తాంధ్ర, ఒడిశా తీరాల వైపు కదులుతోంది. ఇది రానున్న 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎం డీ) వెల్లడించింది. దీని ప్రభావంతో నవం బర్ 18, 19 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

ఈ నేపథ్యంలో అధి కార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో, అండమాన్ సముద్రానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ అల్పపీడనం కేంద్రీకృతమైంది.

మెట్ల బావుల పరిరక్షణకు ప్రత్యేక ఎస్‌వోపీలు

- జాతీయ స్థాయికి విస్తరించేలా కార్యాచరణ ప్రణాళిక - హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



హైదరాబాద్,నవంబర్,14: తెలంగాణలో చెరువుల పునరుద్ధరణకు అమలు చేస్తున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ)లను ఇకపై చారిత్రక మెట్ల బావుల పరిరక్షణకు కూడా వర్తింపజేయనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మెట్ల బావుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భవిష్యత్తులో జాతీయ స్థాయి విధానంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి, వరద నియంత్రణ, కరవు నివారణ అంశాలపై వచ్చే మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సమావేశం కానున్నట్లు రంగనాథ్ తెలిపారు. ఈ భేటీలో చెరువుల సంరక్షణతో పాటు ప్రాచీన మెట్ల బావుల పునరుద్ధరణను కూడా ప్రధాన ఎజెండాగా చేర్చనున్నట్లు చెప్పారు. చెరువులతో పోలిస్తే మెట్ల బావులు వికేంద్రీకృత జల వనరులుగా సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన వివరించారు. గతంలో ఆలయాలు, చెరువుల పరిసరాల్లో ఉన్న అనేక మెట్లబావులు కాలక్రమేణా కనుమరుగయ్యాయని, వాటిని తిరిగి వెలుగులోకి తెచ్చి పునరుద్ధరిస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో ఈ చర్యలు ఎంతో ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో దాదాపు అంతరించిపోయిన పలు చెరువులను హైడ్రా విజయవంతంగా పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా, గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో 160కి పైగా మెట్ల బావులు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. కాగా, ఈ సదస్సు సందర్భంగా ఆకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ మెట్ల బావుల వారసత్వం, పూర్వకాలపు నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్ర ధానకార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ..

ప్రస్తుత నీటి సంక్షోభం కారణంగా పురాతన నీటి పరిరక్షణ పద్ధతులపై ప్రాధాన్యత పెరిగిందన్నారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణకు సంబంధించిన కీలక అంశాలను క్యూర్ చట్టంలో చేర్చినట్లు ఆయన వెల్లడించారు.

ప్రాచీన జల వనరులకు జీవం పోయడం ద్వారా నగరంలో నీటి భద్రతను పటిష్ఠం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

గిగ్ వర్కర్ల బాధ నాకు తెలుసు..

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. రాహుల్





హైదరాబాద్,నవంబర్,14: గిగ్ వర్కర్ల బాధ, నొప్పి తనకు తెలుసని లోక్‌సభ ప్రధాన ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. హైదరా బాద్‌లో గిగ్ వర్కర్ల ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించారు. మీరు ఎలా ఉన్నారంటూ గిగ్ వర్కర్లను కాంగ్రెస్ అగ్రనేత పలకరిం చారు. గిగ్ వర్కర్ల కష్టం గుర్తించే తాను, తమ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తామని నాడు హామీ ఇచ్చాం, వాగ్దానం చేశామన్నారు. తాము ఆ వాగ్దానాన్ని నెరవేర్చామని చెప్పుకొచ్చారు. గిగ్ వర్కర్లకు సంబంధించిన డేటా ఇప్పటి వరకు భారతదేశంలో లేదన్నారు. డెలివరీకి సంబంధించి ఎంత సమయం పడుతుంది.. ఎంత ఇస్తారనే సమాచారం కూడ లేదని.. కష్టం మీది కానీ మీ సమాచారం మీ దగ్గర లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మీ కోసం పని చేస్తోందని.. ప్రతి డెలివరీపై మీకు వచ్చే దానిని మీకు తెలియజేస్తోందని వివరించారు. తెలంగాణలో నగరాల్లోని ఎండల్లో మీరు మోటార్ సైకిళ్లపై వెళుతుంటారని. మీకు విశ్రాంతి కోసం ఎటువంటి రెస్ట్ హౌజ్‌లు లేవని.. ఇప్పుడు మీరు రెస్ట్ తీసుకునేందుకు హైదరాబాద్‌లో, తెలంగాణలోని ఇతర నగరాల్లో రాష్ట్ర ప్రభు త్వం రెస్ట్ హౌజ్‌లు నిర్మించిందన్నారు. గిగ్ వర్కర్లకు అనారోగ్యం వచ్చినప్పుడురూ. 5 లక్షల ప్రమాద బీమా, రూ. పది లక్షల ప్రమాద బీమాను తెలంగాణ ప్రభుత్వం అందిస్తోం దని రాహుల్ గాంధీ చెప్పారు. "గిగ్ వర్కర్లకు పింఛను, ఇతర సౌకర్యాలు అందుతాయి.. ప్రతి డెలివరి, ప్రతి రవాణాకు సంబంధించిన 1 శాతం మీ గిగ్ వర్కర్ల ఖా తాలో చేరుతుంది. ఆ డబ్బు గిగ్ వర్కర్ల బోర్డుకు చేరుతుంది. అక్కడి నుంచి మీ ఖాతాకు చేరుతుంది. దేశంలో రెండు ఆలోచన విధానాలు ఉన్నాయి.. మొదటిది ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానం.. అది కట్టు బానిసత్వాన్ని కోరు తుంది.. 24 గంటలు పని చేయాలి. శ్రమను దోచుకునేవి.. మీ శ్రమను అదానీకి, అంబానీకి దోచిపెట్టేవి. రెండవది గిగ్ వర్కర్.. దేశానికి పునాది, దేశ భాగస్వామి అని కాంగ్రెస్ ఆలోచన విధానం. గిగ్ వర్కర్‌కు రక్షణ కల్పించాలనేది కాంగ్రెస్ ఆలోచన.. మీకు ప్రతి డెలివరిలో వాటా రావాలని, మీకు రెస్ట్ దొరకాలని కాంగ్రెస్ భావిస్తోంది.. నరేంద్ర మోడీ ఆలోచన విధానం.. మీకు ఏం దక్కవద్దంటోంది.. రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ పిల్లలకు చదువు, మీ ఆరోగ్యా నికి అండగా ఉంటుంది.. మీరు భయపడ వద్దు.. మీకు మేం అండగా ఉంటాం.." అని భరోసా ఇచ్చారు. జై హింద్.. జై తెలంగాణ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఉదయం జరిగిన గిగ్ వర్కర్ల బహిరంగ సభలో రాహుల్‌తో మాట్లాడిన మహేశ్.. కుర్తా పైజామా వేసుకోవాల్సిందిగా కోరారు. కుర్తా పైజామ వేసుకుంటే బాగుంటారని మహేశ్ చెప్పారు. రోజూ కుర్తా పైజామా వేసుకోవాలని రాహుల్‌ను రిక్వెస్ట్ చేశారు. అయితే..

కుర్తా పైజామా ఎందుకని రాహుల్ అడుగగా.. అది వేసుకుంటే బాగుంటుందని మహేశ్ సమాధానం ఇచ్చారు.

రాహుల్ గాంధీ నాయకత్వం కోసం
దేశం ఎదురుచూస్తోంది



హైదరాబాద్, నవంబర్ 14: రాహుల్ గాంధీ నాయకత్వ లక్షణాల గురించి ప్రపంచం మాట్లాడుకుంటోందని.. దేశం ఆయన నాయకత్వం కోసం ఎదురు చూస్తోందని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ వేదికగా నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన 'భారత్ సమ్మిట్'లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన తెలంగాణ అభివృద్ధి, రాహుల్ గాంధీ నాయకత్వ లక్షణాల గురించి మాట్లాడారు. 'రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశం ఎదురు చూస్తోంది. ఆయన నాయకత్వ లక్షణాల గురించి ప్రపంచం గొప్పగా మాట్లాడుకుంటోంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం గమనిస్తోంది' అని మంత్రి పేర్కొన్నారు. భారత్ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు అర్థవంతమైన చర్చ లు జరిగాయని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. సమ్మిట్‌లో జస్టిస్, డెమోక్రసీ అంశాలపై ప్రతినిధులు తమ అభిప్రాయా లను తెలిపారన్నారు. దానితో పాటు సంక్షేమం, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్‌పై దీర్ఘంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు.

స్వాతంత్ర్య వీరులై దేశ భక్తిని చాటిన దివ్యాంగ చిన్నారులు

- అభినందించిన నగర మేయర్- స్నేహ సొసైటీలో ఘనం గా బాలల దినోత్సవ వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 14 (డీకే చాటింపు): స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణ లో అందంగా ముస్తాబై బాలల దినోత్సవం రోజు దేశం మీద ప్రేమ , దేశ ఐక్యతను మరింత పెంపొందించే విధంగా సాంస్కృతిక ప్రదర్శన ద్వారా చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమారాణి అభినం దించారు. నగరంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశా లలో(బాలలదినోత్సవ) చిల్డ్రన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామా బాద్ నగర మేయర్ కూరగాయల ఉమా రాణిహాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థు లు దేశ స్వాతంత్ర్య సమరయోధుల వేష ధారణతోపలుసాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి ముందుగా బాలల దినోత్సవం వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దేశ ఐక్యత, స్వాతం త్ర్యం కోసం మరియు పిల్లలంటే ఎందుకు అంత మక్కువ అన్న విషయాలను క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. మహి ళలుఅన్నింటిలో ఉన్న త స్థాయిలోప్రతి విష యంలో ముందంజలో ఉండాలని ఆకాంక్ష ఆయనలోఉండేదని తెలిపారు. స్త్రీ ఒక శక్తి స్వరూపిణి అని కొని యాడారు. ఎందుకంటే పూర్వకాలం నుండి ఇప్పటివరకు దేవత మూర్తులు అందరూ కూడాను అమ్మవారి రూపంలో వివిధ పేర్లతో కోలవడం మొక్కడం జరుగుతుందన్నారు. దివ్యాంగ విద్యార్థుల అయినప్పటికీ సక లాంగులకు దీటుగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల రూపా లలోముస్తాబై పాశ్చా త్య పోకడాలకు పోకుండా కేవలందేశానికి సంబంధించిన అన్న దాతల కుసంబంధిం చిన పాటలతో సాంస్కృతిక కార్యక్ర మాలు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయ మనిపేర్కొన్నారు. పిల్లలు దైవంతో సమానమని వారు సంతోషంగా బాల్యాన్ని ఆస్వాదించాలని వారికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని సూచించారు.దివ్యాంగుల విద్యార్థుల ఉన్నతి కోసం ఇన్ని సంవత్స రాలుగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి స్నేహ సొసైటీ సిబ్బంది ని వారు అభినందిం చారు.. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థు లు ప్రదర్శించారు. ముఖ్య అతిథుల చేతుల విద్యార్థిని విద్యార్థులకు, బహుమతులను అందజే శారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కరాటే రమేశ్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, స్నేహ సొసైటీ కోశాధికారి తాటి సుధాకర్, వినయ, టాటా ఏఐఏ ప్రతినిధులునరేష్ రావు శ్రావణి, మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,సిబ్బంది, అంద ప్రత్యేక పాఠశాల విద్యార్థులు విద్యార్థులు సిబ్బంది మరియు దివ్యాంగ బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెడికల్ షాపులలో ఫార్మసిస్టులు తప్పని సరిగా ఉండాలి

ఔషధ నియంత్రణ అధికారి నరసయ్య



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 14 (డీకే చాటింపు): మెడికల్ షాపు లలో మందులు తీసుకొనే టప్పుడు మరియు కొనుగోలు చేసేటప్పు డు ముఖ్యంగా గమనిం చాల్సిన విషయాల గురించి తెలంగాణ ఔషధ నియంత్రణ సంస్థ నిజాంబాద్ జిల్లా సహాయసంచాలకులు నరసయ్య మరియు డ్రగ్ ఇన్స్ పెక్టర్ లు శ్రీకాంత్,శ్రీలత వివ రించారు. మెడిసిన్ కొన్న తర్వాత పక్కాగా బిల్ తీసుకోవాలి, బిల్లు ఉంటేనే ఆ మందు ఏ కంపెనీది బ్యాచ్ నెంబర్ వంటి వివరాలు తెలు స్తాయి అని నకిలీ మందులు కానీ, నాసి రకం మందులు కానీ ఇస్తే ఫిర్యాదు చేయడా నికి బిల్లు తప్పనిసరి ఉండాలని అదే ఆధారము అవుతుంది అన్నారు. ముఖ్యంగా మందులుకొనేటప్పు డు వాటి తయారీ తేదీ మరియు గడువు మూగిసే తేదీ తప్పని సరిగా పరిశీలించాలి. సాధారణ మందులు గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. కిటికీల దగ్గర ఎండ పడే చోట వంట గదిలో వేడికి దగ్గర ఉంచకూడదని సూచిం చారు.ఫ్రిజ్లో పెట్ట వల సినవి ఇన్సులిన్ లేదా కొన్ని ప్రత్యేక ఇంజక్షన్ మాత్రమే పెట్టాలి. చిన్నపిల్లలకు మందు లు అందకుండా భద్ర పరచాలి. మందుల నాణ్యత మరియు అసలైనవ నాకు లేవా గుర్తించాలశీటి తయారీ దారు వివరాలుమందు ల డబ్బా ప్యాకింగ్ పై తయారీదారు పేరు పూర్తి చిరునామా కస్టమర్ కేర్ వివరాలు స్పష్టంగా ముద్రించి ఉన్నాయో లేదో పరిశీలించాలి, ఇవి అసంపూర్తిగా లేదా అస్పష్టంగా ఉంటే అది నకిలీ ది కావచ్చని గమనించాలి అని వివరించారు. ఎంఆర్పి మరియు హోలో గ్రామ్, అసలైన మందులపై స్పష్టమైన ఎం.ఆర్.పి బ్యాచ్ నెంబర్ తయా రు తేదీ మరియు గడు వు తేదీ ఉంటాయి. కొన్ని బ్రాండ్ల పై భద్రత హోలో గ్రాములు కూడా ఉంటాయి, నేటి రోజు ల్లో కంపెనీలు మందుల ప్యాకింగ్ పై క్యూ ఆర్ కోడ్ లేదా బార్కోడ్ని ఇస్తున్నాయి. వాటిని స్మార్ట్ ఫోన్తో స్కాన్ చేసి ఆ మందు వివరాలను మరియు ఒరిజినలా కాదా అనీ ఆన్లైన్లో వెరి ఫైచేసుకోవచ్చు .మందుల రూపాన్ని వాసన మరియు రుచి తదిత రులు గమనించి తేడా ఉంటే వాడకుండా సూచనలు తీసుకోండి.రంగు మారడం, తేమతో అతుక్కు కోవడం లేదా విరిగి పోవడం వంటివి ఉంటే వాటిని ఉపయోగించ కూడదు. క్రమం తప్ప కుండా వాడే మందు వాడి నప్పటికీ ఎలాంటి ఉపశమనం కలగక పోవడం ఊహించని అలర్జీలు రావడం లేదా అనుకుని దుష్ప్రభా వాలు కనిపిస్తే అది నాసిరకం లేదా నకిలీ మందు కావచ్చని గమనించాలి అన్నారు. వెంటనే ఆ మందు వాడటం ఆపి డాక్టర్లు ను సంప్రదించాలి. మీకు కొన్ని మందులపై ఏ మాత్రం అనుమానం ఉన్నా వెంటనే స్థానిక అర్హత గల ఫార్మసిస్టు లేదా మీ వైద్యుడినిసంప్రదించండి అని అన్నారు. మందులు కొనేటప్పుడు డాక్టర్ ప్రీ స్క్రిప్షన్ తప్పనిసరి ఉండాలిఅన్నారు.జిల్లాలో 1200 వరకు మెడికల్ షాపులు,15 వరకు ఏజెన్సీలు ఉన్నాయని వారు వివరించారు. ప్రజలకు నాణ్యమైన సురక్షిత మైన మందులు అందే లా చూడటం లో డ్రగ్ కంట్రోల్ అధికారుల కీలకపాత్ర ఉంటుం ది .మందులు తయారీ కంపెనీలు, హోల్సేల్ దుకాణాలు, రిటైల్ మెడికల్ షాపులు తనిఖీ చేస్తామనీ అను మానాస్పద మందుల నమూనాలను సేక రించి ప్రభుత్వ ప్రయోగ శాలకు పరీక్ష కోసం పంపుతామని వివ రించారు.నకిలీ మందు లు అమ్మిన, నాసిరకం మందుల అమ్మిన లేదా లైసెన్స్ లేకుండా నిర్వ హించిన షాప్ లను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేస్తామనీ అన్నారు. ఎక్కడైనా గడువు తీరిన మందులు అమ్మిన, నకిలీ మందు లపై అనుమానం వచ్చిన లేదా బిల్లు ఇవ్వడానికి నిరాకరించి న టీజీ సేఫ్ కు ఫిర్యా దు చేయవచ్చు అని టోల్ ఫ్రీ నెంబర్ 1800 596 969 కు కూడా ఫిర్యాదు చేయవచ్చు. నిజాంబాద్ జిల్లా వాసులు అయితే జిల్లా కలెక్టర్ సముదాయం లోని రూమ్ నెంబర్ 24 లో డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్ర దించాలి అన్నారు. మెడికల్ షాప్ ఏర్పాటు చేయుటకు డి ఫార్మసీ లేదా బీ ఫార్మసీ పూర్తి చేసిన వ్యక్తికి ఇవ్వడం జరుగుతుంది .రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్లో నమోదు చేసిన వారై ఉండాలి, 10 నుండి 15 చదరపు అడుగుల రూము ఉండాలి, డ్రగ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుండి లైసెన్సు తప్పని సరిగాఉండాలి.5సంవత్సరాలకు ఒకసారి లైసెన్స్ రెన్యువల్ తప్పనిసరిఅని తెలి పారు.ముఖ్యంగా నాణ్యతపై ఎక్కువ దృష్టి పెడతామని అన్నారు.నర్సింగ్ హోమ్ల లో మెడికల్ షాపు సరియైన వసతు లతో ఏర్పాటు ఉంటేనే లైసెన్స్ ఇస్తామని అన్నారు.ప్రధాన మంత్రి జన ఔషద కేంద్రాలలో సామాన్యులకు అందు బాటులో జనరిక్ మెడిసిన్స్ , ప్రత్యేక మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్నారని వివరించారు. అంతే కాకుండా వ్యాపారం కోసం జీఎస్టీ మరియు మున్సిపాలిటీ లేదా గ్రామ పంచాయతీ అనుమతి తప్పని సరి.నాణ్యత విషయం లో నిక్కచ్చిగా ఉంటా మని,శాంపిల్స్ పరీక్ష లకు పంపమని,15 కేసులు కూడా కోర్టులో ఫైల్ చేశామని అన్నా రు.రోజు వారివిధులలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రి లు,గిడ్డంగులు కూడా తనికి చేస్తామని అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ఉద్యోగం చేస్తూ మెడికల్ లైసెన్సులు తీసుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

జగద్గురు మధ్వరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణం జరిగే వరకు మా ఐక్య పోరాటం కొనసాగుతుంది

అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం



హైదరాబాద్, నవంబర్ 14 (డీకే చాటింపు) జై విశ్వకర్మ... జై జై విశ్వకర్మ! శ్రీ జగద్గురు మధ్వరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహం తొలగింపు అంశంపై నిరసనగా మెదక్ జిల్లా నర్సాపూర్లో భారీ ర్యాలీ! మెదక్ జిల్లా నర్సాపూర్లో శ్రీశ్రీశ్రీ జగద్గురు మధ్వరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహం తొలగింపు అంశాన్ని నిరసిస్తూ నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విశ్వకర్మ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విశ్వకర్మ సోదరులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను, ఆత్మగౌరవాన్ని చాటుతూ ర్యాలీని విజయవంతం చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు... సమాజానికి జ్ఞానాన్ని, ధర్మాన్ని, సమానత్వ భావనను, మానవతా విలువలను బోధించిన మహాజ్ఞాని, యోగి, తత్వవేత్త. కాలజ్ఞాన రచనల ద్వారా భవిష్యత్తు తరాలకు ఆలోచనా దిశను చూపిన మహనీయులు. కులమతాలకు అతీతంగా మానవతను చాటుతూ, సమాజంలో చైతన్యాన్ని నింపిన మహోన్నత ఆధ్యాత్మిక శక్తి స్వరూపులు. అలాంటి మహనీయుల విగ్రహం తొలగింపు అంశం విశ్వకర్మ సమాజానికే కాకుండా, వారి ఆధ్యాత్మిక వారసత్వాన్ని గౌరవించే ప్రతి ఒక్కరికీ బాధాకరం. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ నాయకులు ఒకే గొంతుతో కోరిన ప్రధాన డిమాండ్ ఏమిటంటే... స్వామివారి విగ్రహాన్ని తొలగించిన అంశంపై తగిన న్యాయం చేయాలి. అదే ప్రాంతంలో స్వామివారి విగ్రహాన్ని గౌరవప్రదంగా పునఃప్రతిష్ఠించాలి. స్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే అనుమతులు మంజూరు చేయాలి. ఆలయ నిర్మాణ పనులు చేపట్టేందుకు అవసరమైన స్థలం, అధికారిక అనుమతులు కల్పించాలి. ఆలయాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసి, భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలి. మా ఆకాంక్ష ఎవరికీ వ్యతిరేకంగా కాదు. మా మహనీయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం, వారి ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం మాత్రమే మా లక్ష్యం. స్వామివారి ఆలయ పునర్నిర్మాణం జరిగే వరకు మా ఐక్య పోరాటం కొనసాగుతుంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు విశ్వకర్మ సమాజం యొక్క న్యాయమైన విజ్ఞప్తిని గౌరవించి, ఆలయ నిర్మాణానికి అవసరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఒక్కరి గొంతుఒకవిజ్ఞప్తి... వేల గొంతులు ఒక ఉద్యమం... విశ్వకర్మ సమాజ ఐక్యతే మన బలం... మహనీయుల గౌరవ పరిరక్షణే మన బాధ్యత! మన మహనీయుల చరిత్రను కాపాడుకుందాం... మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందాం... స్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి ఐక్యంగా ఉద్యమిద్దాం! ముఖ్యఅతిథిగా అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం గౌరవ అధ్యక్షులు కడారు వీర బ్రహ్మచారి మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల ఉపాధ్యక్షురాలు ఉప్పు రోజు వరలక్ష్మి యూత్ అధ్యక్షులు కొలే అభిషేక్ తదితరులు కుల బాంధవులు కుల సంఘాలు పాల్గొన్నారు

ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమ్మె విరమణ

-ఎన్హెచ్ఎం కమిషనర్తో ఫలించిన చర్చలు... -33 రోజుల రిలే నిరాహార దీక్షలకు తాత్కాలిక ముగింపు... -ఐదుగురు సభ్యుల కమిటీతో మూడు నెలల పాటు సమగ్ర అధ్యయనం చేయాలని కమిషనర్ నిర్ణయం... -సహకరించిన ప్రతి ఒక్కరికి యూనియన్ నాయకులు ధన్యవాదాలు... -నారాయణపేట జిల్లాలో సమ్మె విరమించిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు.. -ఈనెల16 నుంచి విధుల్లోకి...





నారాయణపేట,(డీకే చాటింపు): తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 33 రోజులుగా నిరంతరంగా చేపట్టిన ఎన్హెచ్ఎం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ఎట్టకేలకు తాత్కాలికంగా ముగిశాయి. ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కమిషనర్తో నిర్వహించిన చర్చలు ఫలప్రదం కావడంతో ఉద్యోగులు సమ్మెను తాత్కాలికంగా విరమించి తిరిగి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి,మూడు నెలల పాటు ఉద్యోగుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఎన్హెచ్ఎం కమిషనర్ నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉద్యోగుల్లో కొంతమేర ఆశాభావం వ్యక్తమైంది.ఈ సందర్భంగా ఎన్హెచ్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షులు కాశపోగు ప్రసాద్ మాట్లాడుతూ కమిషనర్తో జరిగిన చర్చల్లో ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం రావడంతో 33 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు తాత్కాలికంగా ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు ఐదుగురు సభ్యుల కమిటీ మూడు నెలల పాటు సమగ్రంగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న ఎన్హెచ్ఎం ఉద్యోగులందరూ తిరిగి విధుల్లో చేరుతున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా శనివారం రెండో శనివారం కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) అందుబాటులో లేకపోవడంతో జిల్లా ప్రోగ్రామ్ అధికారి(డీపీఓ)బిక్షపతికి ఉద్యోగులు తమ జాయినింగ్ లెటర్లను అందజేశారు.ఈ ఉద్యోగులు ఈనెల16 (సోమవారం)నుంచి విధులకు హాజరుకానున్నారు.తాజాగా కమిషనర్తో జరిగిన చర్చలు ఫలించడంతో ఉద్యోగులు విధుల్లోకి తిరిగి చేరేందుకు సిద్ధమయ్యారు. గత 33 రోజులుగా తాము వివిధ రూపాల్లో చేసిన నిరసనలకు మద్దతు తెలిపితమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే విధంగా సహకరించిన పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ ఉద్యోగ,ప్రజా సంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేకంగా ప్రింట్ అండ్మీడియా మిత్రులకు యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్హెచ్ఎం యూనియన్ నాయకులు రాఘవేందర్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ శ్వేతాశ్రీ,డాక్టర్ వినోద్,డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ విజయ్,డాక్టర్ భవాని, ఏఎన్ఎంలు సావిత్రమ్మ, సుజాత,పుష్ప, అంబుబాయి,దీవిక, సుజాతరాణి,రాజేశ్వరి, సుమిత్ర,జీఎన్ఎంలు భానుప్రియ,లక్ష్మి,కవిత తదితరులు పాల్గొన్నారు.

పార్కులో ఎట్టి పరిస్థితుల్లో గేటు పెట్టకుండా చూడాలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

సుధీర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపిన ప్రభాత్ నగర్ కాలనీ వాసులు



ఎల్బీనగర్ (డీకే చాటింపు) చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ పార్కును గత వారం రోజుల క్రితం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించిన విషయం తెలిసిందే.దానిలో భాగంగా వాకర్స్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభాత్ నగర్ పార్కులో ప్రతిరోజూ వాకింగ్ చేస్తున్నామని,వందలాది మంది స్థానికులు ఈ పార్కుపైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు.అయితే పక్కనే నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియడంతో ఆందోళన వ్యక్తం చేశారు.గేటు ఏర్పాటు చేస్తే పార్కులో వాకింగ్ చేయడానికి సరిపడా స్థలం లేకుండా పోతుందని,ఇప్పటికే వినియోగంలో ఉన్న పార్కును రెండు భాగాలుగా విభజించడం సమంజసం కాదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందిస్తూ గతంలో ఇ టీమ్స్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ అప్పటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కెసిఆర్ ని కలిసి ఇటు టీమ్స్ హాస్పిటల్ నందు పోలీస్ స్టేషన్,చిల్డ్రన్స్ పార్క్,వాటర్ ట్యాంక్,సబ్ స్టేషన్,తదితర కోసం స్థలం కేటాయించాలని కోరగా వారు వెంటనే స్పందించి దానికి సంబంధించిన జీ.వో.ఇవ్వడం జరిగింది.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి వారం రోజుల క్రితం కాలనీవాసులను జోనల్ కమిషనర్ దగ్గరికి తీసుకెళ్లి గేటు విషయం చర్చించడం జరిగింది.అట్టి పార్కులో ఎట్టి పరిస్థితుల్లో గేటు పెట్టకుండా చూడాలని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు.ఈ రోజు పలువురు ఇంజనీర్ అధికారులు అట్టి పార్కు స్థలం దగ్గరికి రావడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఇట్టి పార్కులో నుండి గేటు పెట్టకుండా అట్టి పార్కు పక్కనే ఉన్న దేవాలయం ప్రక్కన గేటు నిర్మిస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.అలాగే దేవాలయం పక్కన గేటు నిర్మిస్తే పక్కన ఉన్న వాచ్మెన్ రూమ్ కొంతమేర తొలగించాల్సి వస్తున్న నేపథ్యంలో వాచ్ మెన్ కు నూతన రూమ్ నిర్మించి అలాగే పార్కు నందు వాకింగ్ ట్రాక్ కూడా పునరుద్ధరణ చేయాలని కోరారు.దానికి అధికారులు దేవాలయం ప్రక్కన ఉన్న అట్టి స్థలాన్ని పరిశీలించి గేటు దేవాలయం పక్కనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సుధీర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్,ఇంజనీరింగ్ అధికారులు విశ్వకుమార్,అనిత,భారతి మరియు మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,తోట మహేష్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది,జయశ్రీ,గట్టు శీను,రమణారెడ్డి,కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మిడిల్ క్లాసు కష్టాలు..!

హైదరాబాద్: ఒకటో తారీకు జీతం వస్తుంది. ఆ తర్వాత ఈఎంఐ కట్టాలి.క్రెడిట్ కార్డు బిల్లు కట్టాలి.. ఇంటి రెంట్ కట్టాలి. పిల్లల స్కూల్ ఫీజులు కట్టాలి. నెలవారి ఖర్చుకు ఎంతోకొంత ఎకౌంట్లో ఉంచుకోవాలి. ఇవన్నీ చేసిన తర్వాత ఏం మిగులుతుంది..జీతం ఆవగింజంత ఉంటే.. ఖర్చులు మామిడికాయ సైజులో ఉంది.

ఇలాంటప్పుడు నాలుగు రాళ్లు వెనక వేయడం కాదు కదా.. కనీసం జీవితాన్ని ముందుకు సాగించడం కూడా కష్టమే. నచ్చినవి తినలేము. ఇష్టమైన వాటిని కొనుగోలు చేయలేము. బాగున్న వాటిని సొంతం చేసుకోలేము. ఊహల్లో బతకడం.కష్టాలను తిట్టుకోవడం.. ఇదే మిడిల్ క్లాస్ జీవితం..మనదేశ ంలో పేదవాళ్లు ఒక అంచనాలో బతుకుతారు. డబ్బున్న వాళ్లు కూడా ఒక అంచనాలో బతుకుతారు. కానీ మిడిల్ క్లాస్ వాళ్ళు ఎటువంటి అంచనావేసుకోలేరు. ఎందుకంటే వాళ్లకు ప్రతి విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతుంటాయి. ఏవైనా నిర్ణయాలు తీసుకోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని.. ముందుగానే జాగ్రత్త పడతారు. జాగ్రత్తగా ఉన్నంత మాత్రాన ఖర్చులు ఆగవు కదా.ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జీవించే మిడిల్ క్లాస్ వాళ్లకు ప్రతిరోజు ఒక పజిల్ మాదిరిగానే ఉంటుంది. అక్కడ జీవించే



మిడిల్ క్లాస్ ప్రజల కష్టాల మీద ఒక వ్యక్తి చేసిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది. ఈఎంఐ.. కిరాయిలు.. కుటుంబ ఖర్చులు.. వీటన్నింటికీ జీతం సరిపోక కనీసం మటన్ కూడా కొనుగోలు చేయడం కష్టమవుతుంది.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం,నవంబర్,15, 2026

కవితాలోకాన కల్పవల్లి..

తెలుగు భావ కవితా రంగంలో ఆయన ఒక ముఖ్య అధ్యాయం. ఆయన కవిత్వంలో భావుకత్వం వెల్లివిరుస్తుంది.. ఆయన రాసే గీతాల్లో లాలిత్యం పాఠకులను తన్మయత్వంలో ముంచిగితేలేలా చేస్తుంది. తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం. ఆంధ్రా షెల్లీగా ప్రఖ్యాతి గాంచి "కృష్ణపక్షం" వంటి గొప్ప రచనను తెలుగు పాఠకులకు అందించిన ఆ మేటి సాహితీ దురంధరుడే "దేవులపల్లి కృష్ణశాస్త్రి". రేడియాలో లలిత గీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు.దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రామచంద్రపాలెం గ్రామంలో తమ్మన్నశాస్త్రి, సీతమ్మ దంపతులకు నవంబరు 1, 1897 తేదీన జన్మించారు. అతని విద్యాభ్యాసమంతా పిఠాపురం పాఠశాలలో సాగింది. పాఠశాల రోజుల్లోనే కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం వంటి రచయితల వద్ద ఆంగ్ల సాహిత్యాన్ని ఔపోసన పట్టాడు కృష్ణశాస్త్రి. 1918లో విజయ నగరం వెళ్లి డిగ్రీ చేస్తున్న రోజుల్లోనే ఆయనకు కవిత్వం రాయడం పట్ల మమకారం ఏర్పడింది. డిగ్రీ పూర్తి చేసి పెద్దాపురంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాక ఆయన పూర్తిస్థాయిలో రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు. బ్రహ్మసమాజం లోను, నవ్య సాహితీసమితి లోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. 1922లో కృష్ణశాస్త్రి సతీమణి అర్ధాంతరంగా మరణించడంతో కొన్నాళ్ళు అదే బాధలో గడిపారు ఆయన. అదే బాధలో అనేక విషాద కవితలు రాశారు. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి ఖండకావ్యాలు అలా పుట్టినవే. 1929లో రవీంద్ర నాథ్ టాగుర్‌తో ఏర్పడిన పరిచయం కృష్ణశాస్త్రి జీవితాన్ని మరో మలుపు తిప్పింది. మరిన్ని కవితా రచనలను చేసేలా ప్రేరేపించింది.లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం – కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. చందమామ లోని చల్లదనాన్ని, మందార పువ్వులోని మకరందాన్ని, గుండెలోని ఆర్ద్రతని రంగరించి రాస్తే అది కృష్ణశాస్త్రి పాటవుతుంది. పట్టు పరికిణిలో ఒదిగిన సింగారం కృష్ణశాస్త్రి పాట. ఆయన తెలుగు పదం అమ్మమ్మ చేతిలో నేతి నైవేద్యం. వర్షం వచ్చేముందు వీచే చల్లనిగాలి తెమ్మెర తనువును తాకితే ఎంత పులకరిస్తామో, కృష్ణశాస్త్రి కవిత వింటుంటే అదే పులకరింత వీనుల విందుగా వస్తుంది. భావ కవిత్వానికి సినిమా పాటల ద్వారా ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేసిన అతి కొద్ది మంది కవులలో కృష్ణశాస్త్రి ముందుంటారు. తెలుగు సినిమాల్లో జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అని భరతమాతను కీర్తించినా, జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్య ధాత్రి.. అంటూ దేశభక్తిని చాటినా.. ఆకులో ఆకునై , పువ్వులో పువ్వునై , ననులేత రెమ్మనై, సెలయేటిలో పాటనై, తెరచాటు తేటినై,నీలంపు నిగ్గునై... అని మగువ ఆర్ధతకు పెద్దపీట వేసినా అది కృష్ణశాస్త్రికే చెల్లింది. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టి, సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించి, మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించాడు. 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు. పిలచిన బిగువటరా,–మనసున మల్లెల మాలలు, ఆకాశ వీధిలో హాయిగా , ఔనా.. నిజమేనా? సడి సేయకో గాలి ప్రతి రాత్రి వసంత రాత్రి, రానిక నీకోసం, ఆకులో ఆకునై, ఆరనీకుమా ఈ దీపం, గోరింట పూచింది, పగలైతే దొరవేరా, గట్టుకాడ ఎవరో, కుశలమా.. నీకు కుశలమేనా, చుక్కలతో చెప్పాలని, అడుగడుగున గుడి ఉంది.



కూనీపూర్ లో భూము ల రీసర్వేను

పరిశీలిం చిన కలెక్టర్ఇలా త్రిపాఠి

ఉత్తమ పనితీరు కనబర్చినసర్వేయర్ల కునగదుపారితోషికాలు

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (డీకే చాటింపు): జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబం ధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వర్ని మండలం కూనీపూర్ గ్రామంలో కొనసాగు తున్న రీ సర్వే ప్రక్రియ ను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను క్షుణ్ణంగా గమనించి, అధికారు లకు సూచనలు చేశారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నం దున వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.గ్రామ సరిహ ద్దుల నిర్ధారణ చేసే సమయంలోనే సమాం తరంగా ప్రభుత్వ భూముల సర్వేను సైతం చేపట్టి హద్దుల ను నిర్ణయించి పక్కాగా గుర్తులు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు.ఫారెస్టు భూము ల సర్వే ప్రక్రియను అటవీ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహిం చాలని అన్నారు. తప్పిదాలకు తావులే కుండా వేగవంతంగా రీ సర్వే జరిపిన సర్వేయ ర్లను ఎంపిక చేసి నగదు పారితోషికాలు అందజేస్తామని ప్రకటించారు.ఈ నెలా ఖరు లోపు నిర్దేశిత లక్ష్యాలను అధిగమిం చిన వారికి మొదటి బహుమతి కింద రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగారూ. 5వేలు,తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలు, నాలుగు, ఐదవ స్థానంలో ఎంపికైన వారికి రూ. 2వేలు, వేయిరూపాయల నగ దు పారితోషికం అంద జేస్తామని అన్నారు. గడువు సమీపిస్తున్న దృష్ట్యా సెలవు దినా లలో సైతం రీ సర్వే ప్రక్రియను కొనసాగిం



చాలని, తాను కూడా క్షేత్రస్థాయి పరిశీలనలు జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ యజమానులు, రైతు లు కూడా భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయి లో సహకరించాలని, ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావా లని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చి తత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారు లను ఆదేశించారు. తద్వారాభూవివాదా లు సమసిపోయి, రైతులకు వారి భూము లపై ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవు తుందన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజాగౌడ్,బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, వర్ని తహసీల్దార్ ప్రశాంత్, స్థానిక సర్పంచ్ లక్ష్మణ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, గ్రామ పెద్దలు ఉన్నారు.



(డీకే చాటింపు,హైదరాబాద్):
భారత దేశ తొలి ప్రధాని దివంగత పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 137 వ జయంతి సందర్భంగా నగరంలోని ఆబిడ్స్ నెహ్రూ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు,రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్.

నల్గొండలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి..

జనగామ/పాలకుర్తి నవంబర్ 14 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి :ఈనెల 15 నుంచి 18 తేదీ వరకు నల్లగొండలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను పురస్కరించుకొని ఈనెల 15 వ తేదీన నల్గొండలో జరిగే భారీ బహిరంగను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల సోమన్న,జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం పిలుపునిచ్చారు.శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని బొమ్మర గ్రామంలోప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాసభల కరపత్రం ఆవిష్కరించడం జరింగింది.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రైతాంగ హక్కుల సాధన వ్యవసాయ రంగం పరిరక్షణ కోసం ఏఐకేఎస్ నిరంతరం పోరాడుతుందని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో 13 నెలల పాటు సాగిన చారిత్రక రైతు ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని,కరువు ప్రాంతాల్లో పంట నష్టపరిహారం చెల్లించాలని,కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో విదేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులకు సుంకాలు లేకుండా దిగుమతికి అవకాశం ఇచ్చి దేశ రైతులను దెబ్బతీస్తున్నారని,సాదా బైనామా భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించాలని,ఈనెల 15న



నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మానుపాటి నరసయ్య,రాసాల యాకయ్య,బాదిగల పోతన,మానుపాటి రాములు,వంగాల యాకయ్య,ఒగ్గుల కొమరయ్య,బొంకూరి ప్రశాంత్,గాదరి ప్రశాంతు, జనగాం వీరసోముల, నీరటి అంజయ్య, బరిగల సోమయ్య, ఉప్పలయ్య, బొలోజు రాము, ఒగ్గుల పోతన, బొమ్మిశెట్టి సోమల్లు, జున్ను ఉప్పలయ్య, గొట్టిపర్తి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

"కిడ్స్" ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 14(డీకే చాటింపు): కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (కిడ్స్)పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల కోటగిరి ఆధ్వ ర్యంలో పాఠశాల విద్యార్థులచే బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు..విద్యార్థులు వివిధ సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వ హించి అలరించారు. ప్రతి సంవత్సరంలో ఐదు కార్యక్రమాలు కిడ్స్ సభ్యుల సహకా రంతో నిర్వహిస్తున్నా మనీ అధ్యక్షులు తెలు పుతూ,ఈ కార్యక్రమా నికి మాశెట్టి నర్సయ్య (న్యూ వెంకటేశ్వర జనరల్ స్టోర్ పాత బస్టాండ్ బోధన్) స్పాన్సర్ చేశారని అన్నారు.ముఖ్యఅతిథిగా కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ హాజర య్యారు. మండల విద్యాధికారి ఎన్. శ్రీని వాసరావు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బర్ల సాయిలు, ఉపా ధ్యాయ బృందం,కిడ్స్ అధ్యక్షులుపోలా విఠల్ రావు, కార్యదర్శి .కే. ప్రభాకర్ రావు. కోశాధి కారి బర్ల రవి, సభ్యులు బర్ల సత్యనారాయణ, గర్దాస్ గంగాధర్ , తోట శ్రీకాంత్ ,ముఖ్య సలహా దారులు యేముల గంగారం తదితర సభ్యులు, పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమా లలో ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా బహు మతులు ప్రధానం చేశారు.

సీఎం ప్రజావాణి చొరవతో ఇద్దరు బాలికలకు న్యాయం

గద్వాల విజయలక్ష్మి చొరవతో సమస్యకు పరిష్కారం



(డీకే చాటింపు,హైదరాబాద్): ఫీజులు చెల్లించినప్పటికీ విద్యా ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీఎం ప్రజావాణిని ఆశ్రయించిన ఇద్దరు మైనర్ విద్యార్థినులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్‌పర్సన్, సీఎం ప్రజావాణి రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జ్ గద్వాల విజయలక్ష్మి చొరవతో ఘట్‌కేసర్ మండలం నారపల్లిలోని నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ యాజమాన్యం నిలిపివేసిన విద్యా సర్టిఫికెట్లు శుక్రవారం జరిగిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో ఆ బాలికలకు అందజేశారు.గతంలో సీఎం ప్రజావాణికి వచ్చిన ఇద్దరు బాలికలుఉషశ్రీ (పదవ తరగతి),ఊర్మిత (ఏడవ తరగతి)తమకు అవసరమైన అకడమిక్ సర్టిఫికెట్లు పాఠశాల యాజమాన్యం ఇవ్వడం లేదని, దీంతో తమ చదువు కొనసాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గద్వాల విజయలక్ష్మికి ఫిర్యాదు చేశారు.బాలికల ఆవేదనను స్వయంగా విన్న ఆమె వెంటనే స్పందించి, స్కూల్ ఎడ్యుకేషన్ =జీణ సోమిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే విద్యార్థినులకు అవసరమైన సర్టిఫికెట్లు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా ఈ వ్యవహారంపై విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణాకు అధికారికంగా లేఖ రాసి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.గద్వాల విజయలక్ష్మి చొరవతో స్పందించిన విద్యాశాఖ ఆర్. జే. డీ. నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ కు వెళ్లి విద్యార్థినులకు సంబంధించిన ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, బోనఫైడ్, కండక్ట్, మైగ్రేషన్ సర్టిఫికెట్లతో పాటు మార్కుల మెమోలను సేకరించి స్వయంగా సీఎం ప్రజావాణిలో స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మికి అందజేశారు.శుక్రవారం సీఎం ప్రజావాణి కార్యక్రమంలో గద్వాల విజయలక్ష్మి ఆ విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేశారు. దీంతో తమ విద్యా భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళన తొలగిపోవడంతో బాలికలు, వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకునే హక్కు ఏ విద్యాసంస్థకూ లేదని స్పష్టం చేశారు. ఫీజులు, ఇతర పరిపాలనా కారణాలతో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేసి వారి చదువుకు ఆటంకం కలిగించడం సరికాదన్నారు. ప్రతి విద్యార్థికి విద్యను కొనసాగించే అవకాశం కల్పించాలి. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలి. విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదని గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు.

భారత్ సమిట్-2026లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భారత్ సమిట్-2026 కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును, మంత్రి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సుమారు 70 దేశాలకు చెందిన ప్రతినిధులు, రాజకీయ నాయకులు, విధాన రూపకర్తలు, మేధావులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరైన ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రపంచ రాజకీయ పరిణామాలు, కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వీటిని ఆసక్తిగా తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి పలువురు ప్రముఖులతో సమావేశమై వివిధ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారం, సమానత్వం, అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకునే ఈ ప్రతిష్టాత్మక వేదికలో జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ సమిట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.



ట్రాన్స్ జెండర్లకు లోకల్ బాడీస్ లో రిజర్వేషన్

హైదరాబాద్ : హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా నకిలీ హిజ్రాలు, క్రాస్ డ్రెస్సర్లు శుభకార్యాలు, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి బరితెగించి దందాలు చేయడం, అసభ్యకర ప్రవర్తనతో బెదిరించి డబ్బులు వసూలు చేయడంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అదే సమయంలో, సమాజంలో వివక్షకు గురవుతున్న నిజమైన ట్రాన్స్‌జెండర్లను నేర మార్గం లేదా భిక్షాటన నుంచి బయటకు తీసి, వారిని గౌరవప్రదమైన వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. కేవలం పోలీసుల లాఠీలతో శాంతిభద్రతల సమస్యను తీర్చడమే కాకుండా, వారికి రాజకీయ, సామాజిక సాధికారత కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న అడుగులు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి.ట్రాన్స్‌జెండర్ల సాధికారతలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఒక విప్లవాత్మక బిల్లుకు ఆమోదముద్ర వేసింది. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 కి అవసరమైన కీలక సవరణలు చేస్తూ తెలంగాణ మున్సిపాలిటీల సవరణ బిల్లు ను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ నూతన చట్ట సవరణ ప్రకారం.. హైదరాబాద్ నగరానికి సంబంధించి కోర్ అర్బన్ రీజియన్ వెలుపల ఉన్న రాష్ట్రంలోని 9 ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలో వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, రామగుండం వంటి కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు స్థానిక పాలనలో అవకాశం కల్పిస్తారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక ట్రాన్స్‌జెండర్‌ను కో-ఆప్షన్



సభ్యుడిగా ప్రభుత్వం నేరుగా నామినేట్ చేయనుంది.స్థానిక ప్రభుత్వాల చట్టాల్లో ఒక సామాజిక వర్గానికి, అదీ ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లకు కౌన్సిల్స్ లేదా కార్పొరేషన్లలో చట్టబద్ధంగా కో-ఆప్షన్ సభ్యత్వాలు కల్పించడం భారతదేశంలోనే ఇది మొదటిసారి. నిర్ణయాధికారం ఉన్న స్థానిక పాలకమండళ్లలో వారు కూర్చోవడం ద్వారా తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ఆవాస, విద్యా, ఆరోగ్య సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తుంది. ఉనికి కోల్పోయిన వర్గానికి చట్టసభలు, పాలనా వ్యవస్థల్లో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పాలనా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే పరిమితం కాకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

మూడుసార్లు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని శిరీష

-పిడి ప్రోత్సాహంతో ముందుకు వెళతాను... -విద్యార్థిని శిరీష... -విద్యార్థులను రాష్ట్రస్థాయికి కాకుండా జాతీయ స్థాయిలో నిలిచేందుకు కృషి చేస్తాను... -పిడి వేణుగోపాల్...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాలో దామరగిద్ద మండలం విఠలాపూర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న వేణుగోపాల్ ఇప్పటికే రాష్ట్రస్థాయిలో పాఠశాలకు ఎన్నో బహుమతులను అందించిన ఘనత ఆయనకు దక్కిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి అన్నారు.రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడల్లో తనకంటూ ఒక స్థానం నిలుపుకున్న శిరీషను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు పిడి వేణుగోపాల్ శనివారం పాఠశాల ఆవరణలో అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులు విద్యార్థినీలకు క్రీడల్లో ఎంతో నైపుణ్యాన్ని నేర్పించేందుకు పాఠశాల పిడి వేణుగోపాల్ ప్రతినిత్యం ఎంతో కృషి ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ప్రార్థనకు వచ్చే విధంగా చూస్తూ విద్యార్థుల పట్ల ఆయన చూపిస్తున్న శ్రద్ధను అభినందించాల్సిందిగా ఆయన అన్నారు.అలాగే పిడి వేణుగోపాల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతినిత్యం చదువుతోపాటు క్రీడలలో కూడా వారిని చైతన్య పరుస్తూ మండల స్థాయి జిల్లా స్థాయిలతో పాటు రాష్ట్రస్థాయిలో కూడా మూడుసార్లు విద్యార్థిని తీర్చిదిద్దిన పీడిగా ఈ పాఠశాల తరఫున ఎంతో అభినందిస్తున్నామని అన్నారు.పిడి వేణుగోపాల్ మాట్లాడుతూ తనపై ప్రధానోపాధ్యాయులు ఎంతో నమ్మకం ఉంచి తనకు స్వాతంత్రం ఇచ్చినందుకు ఈ పాఠశాల తరఫున కెళ్ళి మూడుసార్లు రాష్ట్రస్థాయిలో విద్యార్థిని శిరీషను నిలిపించానని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తమ పాఠశాల నుంచి మండల స్థాయి తోపాటు రాష్ట్ర స్థాయితో జాతీయ స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం శిరీషను అభినందించారు. పీడీ వేణుగోపాల్ మా గ్రామ క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో నిలిపేందుకు కృషి చేయడం ప్రశంసనీయమని సర్పంచ్ పేర్కొన్నారు.ఆయనకు గ్రామస్తులం ఎల్లప్పుడు అండగా ఉంటామని గ్రామ సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

భారత్ సదస్సు పేరుతో

దేశ వ్యతిరేక శక్తులకు వేదిక కల్పించే ప్రయత్నం..

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం - బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..!!!-చైతన్యపురి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.. బీజేపీ నాయకుల అరెస్ట్..





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నవంబర్ 13, 15 తేదీల్లో హైటెక్ సిటీలో నిర్వహిస్తున్న భారత్ సదస్సుపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో చైతన్యపురి చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఎల్.బి.నగర్ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత్ సదస్సు పేరుకు మాత్రమే రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, అంతర్జాతీయ చర్చల వేదికగా ప్రచారం చేసుకుంటూ, వాస్తవానికి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులకు వేదిక కల్పించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. 70 దేశాల నుంచి సుమారు 1,000 మంది ప్రతినిధులను ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, వీసాల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. వీసాల మంజూరు, రద్దు వంటి అంశాలు సంబంధిత కేంద్ర ప్రభుత్వ నిబంధనలు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతాయని, పూర్తి వివరాలు తెలుసుకోకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని పేర్కొన్నారు.భారత్ సదస్సు పేరుతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారిపై, కేంద్ర ప్రభుత్వంపై విషప్రచారం చేసే శక్తులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ సదస్సులు రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ఉపయోగపడాలి తప్ప రాజకీయ విమర్శలకు వేదికలుగా మారకూడదని హితవు పలికారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారిపై ముఖ్యమంత్రి చేస్తున్న విమర్శలు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని అన్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావడం, పరిశ్రమలు స్థాపించబడటం,
యువతకు ఉపాధి కలగడం ప్రతి ఒక్కరికీ అవసరమని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని విస్మరించి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగ సమస్య, రైతుల సమస్యలు, మహిళలకు ఇచ్చిన హామీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై దృష్టి సారించకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను సరూర్‌నగర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, కృష్ణం రాజు, మల్లేష్, శ్రీనివాస్, మురళి, రాజేశ్వరి, బద్దం వివేకానంద రెడ్డి, కేశవ్, లోకేష్, సందీప్, రూప్ లాల్, భీష్మాచారి,వివేక్ చారి, సతీష్ చారీ, దినేష్, రత్నం, హరీష్, వంశీ, రఘునందన్ జోషి, సిద్దు, బాబు చౌదరి మరియు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులందరికీ పెన్షన్లుమంజూరు చేయాలి

నగర మేయర్‌కు వినతిపత్రం అందజేసి న చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 14(డీకే చాటింపు): ప్రభుత్వ గుర్తింపు పొందిన చేనేత కార్మికు లందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని చేనేత కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల డీమారాణి రమేశ్‌కు వినతిపత్రం అందజే శారు.ఈ సందర్భంగా చేనేత కార్మికుల సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. దేశంలో చేనేత రంగా నికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని, తరత రాలుగా చేనేత వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న కార్మికులు ప్రస్తుతం అనేక ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధాప్యం లో ఉపాధి లేక, ఆదాయం సరిపోక చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం గీత కార్మికులకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ సుమారు 702 మందికి పెన్షన్లు అందిస్తున్న తరహాలోనే చేనేత కార్మికులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు, ఈ వృత్తిపై ఆధార పడిన కార్మికుల సంక్షే మానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అర్హులైన చేనేత కార్మికులందరికీ నెలవారీ పెన్షన్లు మంజూరు చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని మేయర్‌ను కోరారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పెంటి రాజయ్య (రాజు), కోశాధికారి నందాల నరేష్, డైరెక్టర్లు కారం పురి ప్రభు, కైరంకొండ బాలరాజ్, దిండిగల్ల శంకర్,గుద్దేటిరామ కృష్ణ,గాలిపల్లిఅరుణ తది తరులుపాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె విరమణ-3 నెలలలో సమస్యల పరిష్కారానికి కమిషనర్ హామీ

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్14(డీకే చాటింపు): గత 33 రోజులుగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ను వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ తో జరిగిన చర్చల మేరకు తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నట్లు జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ ఉద్యోగుల మరియు ఆరోగ్యశాఖ కమిషనర్ మరియు అధికారుల సమక్షంలో శనివారంచర్చలు జరిపారు.పర్మనెంట్ ఉద్యోగం మినహా మిగతా సమస్యలకు సానుకూలంగా స్పందించారని వివరించారు.5 గురు సభ్యులతో కమిటీ ఏర్పాటుచేసి అధ్యయనం చేసి3 నెల ల్లోపరిష్కరిస్తామని వివరించారనీ జేఏసీ సభ్యులు సందీప్, మురళి,తదితరులు తెలిపారు.17 వేల మంది ఉద్యోగుల భవితవ్యంతో ముడిపడి ఉందని వెంటనే సమస్యలు తీర్చాలన్నారు.

ఖైరతాబాద్ నుంచి సాయికిరణ్..!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఖైరతాబాద్ నియోజక వర్గం ఉపఎన్నిక వ్యవహారం కీలక చర్చనీయాంశంగా మారింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారు. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. పార్టీ మారిన ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించాలని బీఆర్ఎస్ న్యాయ పోరాటం చేసింది. చివరకు ఆయనపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేస్తూ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇవాళ లేదంటే రేపు సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే అవకాశం ఉంది. అయితే, హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు న్యాయనిపుణులు పేర్కొంటున్నారు.

శ్రీ మహాలింగరాయ స్వామి జ్యోతుల సేవ

-నారాయణపేట మండలం సింగారం గ్రామంలో శ్రీ మహాలింగరాయ స్వామి జాతర ఉత్సవాలు... -పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు... -బీరప్ప,శ్రీ మహాలింగేశ్వర స్వామిలను దర్శించుకున్న భక్తులు... -గ్రామంలో నేత్రపర్వంగామాలప్ప,బీరప్ప స్వాముల - పల్లకి సేవ... -పల్లకి సేవలో దారి పొడవునా నిండు కడవలతో నీళ్లు పోసి స్వామి వారిని దర్శించుకున్న మహిళలు, -భక్తులు... -నేడే శ్రీ మహాలింగేశ్వర స్వామి వారికి అభిషేకం... -భక్తులకు అన్నదానం...













నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట మండలం సింగారం గ్రామ గట్టుపై వెలిసిన శ్రీ మహాలింగరాయ స్వామి జాతర మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.స్వామి వారి మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామ ప్రజలు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఉదయం గ్రామంలోని బీరప్ప దేవాలయం నుంచి మాలప్ప, బీరప్ప స్వామి పల్లకి సేవ ఊరేగింపు నేత్రపర్వంగా సాగింది.ఈ సందర్భంగా గ్రామంలో దారి పొడవునా మహిళలు నిండు కడవలతో నీళ్లు పోస్తు స్వామి వారి పల్లకిలకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామి వారి పల్లకి కింద అటు నుంచి ఇటు వెళ్లారు.స్వామి వారి పల్లకి కింద వెళ్లినట్లయితే వచ్చే జాతర నాటికి తమ కుటుంబాలకు అంత మంచిగా జరుగుతుందని భక్తుల విశ్వాసం.ఆ తర్వాత సింగారం గ్రామ వాగు వద్ద ఉత్సవా విగ్రహాలకు గంగ స్నానం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పల్లకి సేవ ఊరేగింపు శ్రీ శ్రీ శ్రీ మహాలింగ రాయ స్వామి దేవాలయానికి చేరుకుంది. విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని సర్వ సుందరంగాఅలంకరించారు.

కన్నుల పండువగా జ్యోతుల సేవ...

సాయంత్రం 6 గంటల సమయంలో జ్యోతుల సేవా కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. నారాయణపేట మండలంలోని జాజాపూర్, సింగారం తదితర గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో వచ్చిన మహిళలు జ్యోతిల సేవాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులు శ్రీ మహాలింగేశ్వర స్వామితో పాటు ఆయన గురువు బీరప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమం జరిగింది.ఆదివారం ఉదయం స్వామి వారికి అభిషేకం,భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని దేవాలయం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ సారిస్వామి వారి ఉత్సవాలను దేవాలయ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగారం బీరప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పాపనోళ్ళ సిద్దప్ప,ఉపాధ్యక్షులు కొనింటి బాలప్ప,కార్యదర్శి కోట్ల పెద్ద బసప్ప,సహాయ కార్యదర్శి కొనింటి హన్మంతు,కోశాధికారి జోగిని సిద్దప్ప, పాలకవర్గ సభ్యులు బంగి సిద్దప్ప, మూలింటి రమేష్, కోట్ల గోపాల్,పాపనోళ్ళ సిద్రామప్ప,ద్యావరింటి మల్లేష్,పాపనోళ్ల ఆశప్ప, జోగిని మాళప్ప,కొనింటి చిన్న బాలప్ప,సూరత్ మల్లప్ప,యానగుంది మల్లప్ప ,కిష్టపురం నర్సప్ప,జేగ్రాం సిద్దప్ప,మహిళలు,భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ బోర్డును పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి...

టీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్....



బెల్లంపల్లి (డీకే చాటింపు) ఇంటర్మీడియేట్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్ డిమాండ్ చేశారు.శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచం మొత్తం విద్యారంగంలో వినూత్న ఆవిష్కరణలతో ముందుకు సాగుతుంటే, తెలంగాణలో ప్రభుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకుంటోందంటూ మండిపడ్డారు.
ఇంటర్మీడి యేట్ విద్యను తీసేసి సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనను తెలంగాణ రక్షణ సేన తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మార్చాలంటే దానిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాల్సిన అవసర ముందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటామ ంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.
ప్రభుత్వ నిర్ణయం వేలాది జూనియర్ కాలేజీల భవిష్యత్తుతో పాటు లక్షలాది విద్యార్థుల విద్యా అవకాశాలను ప్రభావితం చేసేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియేట్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తే విద్యారంగం పూర్తిగా కార్పొరేట్ సంస్థల కబంధ హస్తాల్లోకి వెళ్తుందని సాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణ, శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలు పాఠశాల విద్యలోనూ అడుగు పెట్టి మొత్తం విద్యా వ్యవస్థనే కబ్జా చేస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రమాదం ఉందన్నారు.

ఆలయం ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమములో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

ఎల్బీనగర్ (డీకే చాటింపు) జి ఎస్ ఐ డివిజన్ సాయి సప్తగిరి కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకాశి విశ్వేశ్వర స్వామి ఆలయం ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమములో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి , బీజేపీ జి ఎస్ ఐ డివిజన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి ,ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మురళి కృష్ణ శంకర్ అరుణా,అమరేష్ గారు సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఈ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు



బోర్ రిపేర్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు!

గోపవరం, : స్థానిక మండల పరిధిలోని చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు తాగటానికి నీళ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, పాఠశాలలో చెడిపోయిన బోరును వెంటనే రిపేరు చేయించాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం గోపవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రంసమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపవరం మండలంలోని చిన్న గోపవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బోరు చెడిపోయి 20 రోజులు కావస్తున్నదని, గురి అవుతున్నారన్నారు. ఈ విషయంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి రాతపూర్వకంగా తెలియజేస్తూ, బోర్ ను తక్షణమే రిపేరు చేయించాలని కోరినప్పటికీ అధికారులు స్పందించ లేదన్నారు. అధికారుల వైఖరి వల్ల ప్రాథమిక స్థాయి విద్యార్థులు తాగటానికి నీళ్లు లేక భోజన సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

మెట్రో రెండో దశకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్, : భాగ్యనగర ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నగరం నలుమూలలా శరవేగంగా విస్తరిస్తున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి కనెక్టివిటీని తీసుకురావడమే లక్ష్యంగా మొత్తం రూ. 24,269 కోట్ల భారీ అంచనా వ్యయంతో ఈ విస్తరణ ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఆమోదించింది. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 50:50 జాయింట్ వెంచర్‌గా చేపట్టనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు మంజూరు చేయడంతో నగరవాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. ఈ రెండో దశ విస్తరణలో భాగంగా మొత్తం 76.4 కిలోమీటర్ల మేర 5 ప్రధాన కారిడార్లను నిర్మించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం అనుసంధానమే ప్రధాన లక్ష్యంగా రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు 29 కిలోమీటర్ల కారిడార్-4 అతిపెద్ద మార్గంగా రూపుదిద్దుకోనుంది. దీంతో పాటు పాతబస్తీ కనెక్టివిటీని పెంచుతూ ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్లు , మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కిలోమీటర్లు , ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కిలోమీటర్లు , నాగోల్ నుంచి చాంద్రాయణగుట్ట మీదుగా మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్ వరకు 19.4 కిలోమీటర్ల మేర మార్గాలను అభివృద్ధి చేయనున్నారు. ఈ రూట్లతో నగరంలోని ఐటీ కారిడార్లు, పారిశ్రామిక వాడలు, పాతబస్తీ , శివారు ప్రాంతాలకు నేరుగా మెట్రో అనుసంధానం ఏర్పడనుంది. ప్రాజెక్టు ఆర్థిక రూపకల్పనను పరిశీలిస్తే.. మొత్తం రూ. 24,269 కోట్ల వ్యయంలో కేంద్ర ప్రభుత్వం 18 శాతం రూ. 4,368 కోట్లు , తెలంగాణ ప్రభుత్వం 33 శాతం రూ. 8,008 కోట్లు భరించనున్నాయి. మిగిలిన 48 శాతం నిధులను రూ. 11,653 కోట్లు జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ , ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి దీర్ఘకాలిక రుణాల రూపంలో సమీకరించనున్నారు. రెండో దశను పూర్తిగా ప్రభుత్వ సంయుక్త యాజమాన్యంలో నిర్మించాలని నిర్ణయించడం ద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు పటిష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రాబోయే నాలుగేళ్లలో, అంటే 2029 నాటికి పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గడువుగా నిర్దేశించుకున్నారు. ఫేజ్-2 అందుబాటులోకి వస్తే హైదరాబాద్ మెట్రో నెట్‌వర్క్ దాదాపు 145 కిలోమీటర్లకు పైగా విస్తరించి, దేశంలోనే రెండో అతిపెద్ద మెట్రో వ్యవస్థగా మరింత పటిష్టపడనుంది.

కమలంలో రాజకీయ కదలికలు



హైదరాబాద్, : తెలంగాణ బీజేపీలో ఒక్కసారిగా రాజకీయ కదలికలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహా కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌లతో సమావేశం కానున్నారన్న సమాచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇంతకీ తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది? అధిష్టానం ఏదైనా కొత్త వ్యూహానికి పదును పెడుతోందా? రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు ఈ సమావేశం వేదిక కానుందా?ఒక రాష్ట్రానికి చెందిన కీలక నేతలను పార్టీ అధిష్టానం అత్యవసరంగా ఢిల్లీకి పిలవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటాల వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఈ సమావేశంపై ఆసక్తి మరింత పెరుగుతుంది. బండి సంజయ్‌కు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు ఉండటంతోపాటు తెలంగాణ రాజకీయాల్లోనూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్వీ సుభాష్ వంటి పార్టీ ప్రతినిధులు కూడా ఈ చర్చల్లో పాల్గొనడం ద్వారా రాజకీయ అంశాలతోపాటు పార్టీ కార్యక్రమాలపై సమన్వయం జరిగే అవకాశం ఉంది. అయితే ఈ భేటీ వెనుక నిర్దిష్టంగా ఏ నిర్ణయం ఉందనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే వరకు అంచనాలను వాస్తవాలుగా పరిగణించలేం. అయినప్పటికీ, రాష్ట్ర నేతలతో జాతీయ నాయకత్వం చర్చలు జరపడం ద్వారా తెలంగాణపై పార్టీ దృష్టి ఎలా ఉందో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణలో బీజేపీ తన రాజకీయ విస్తరణ కోసం కేవలం రాష్ట్రస్థాయి సమావేశాలకే పరిమితం కాకుండా, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు గతంలో వెలువడిన నివేదికలు సూచిస్తున్నాయి. బూత్ కమిటీల బలోపేతం, జిల్లాల్లో పార్టీ కార్యకలాపాల విస్తరణ, స్థానిక నాయకులతో సమన్వయం వంటి అంశాలకు జాతీయ నాయకత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఈ వ్యూహం వెనుక ప్రధాన ఉద్దేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయడంగా కనిపిస్తోంది. అయితే సంస్థాగతంగా పార్టీని విస్తరించడం ఒక అంశమైతే, ఆ బలాన్ని ఓట్ల రూపంలోకి మార్చుకోవడం మరో అంశం. అందుకు స్థానిక సమస్యలపై నిరంతరం స్పందించడం, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడం కీలకం కానుంది. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్‌ను కూడా రాజకీయంగా ఎదుర్కోవాలన్న వ్యూహంపై బీజేపీ నాయకత్వం గతంలో చర్చించినట్లు వార్తలు వచ్చాయి. రెండు పార్టీలపై విమర్శలు చేయడంతోపాటు, ప్రజా సమస్యలను తమ రాజకీయ కార్యాచరణలో భాగం చేసుకోవాలని రాష్ట్ర నాయకత్వానికి సూచించినట్లు నివేదికలు వెల్లడించాయి. విద్యార్థుల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ఉద్యోగుల డిమాండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై బీజేపీ ఎలాంటి కార్యాచరణ రూపొందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. నిరసనలు ప్రకటించడం ఒక్కటే సరిపోదు. ఆయా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంతోపాటు, వాటికి పరిష్కారాలు చూపించే ప్రయత్నం కూడా పార్టీకి అవసరం. తెలంగాణ బీజేపీకి మరో ముఖ్యమైన అంశం అంతర్గత సమన్వయం. రాష్ట్రంలో పార్టీని విస్తరించాలంటే కీలక నాయకులంతా ఒకే దిశలో పనిచేయాల్సి ఉంటుంది. నాయకుల మధ్య విభేదాలు, వేర్వేరు వర్గాలుగా పనిచేస్తున్నారనే ప్రచారం పార్టీ కార్యకర్తల్లో గందరగోళానికి దారితీయవచ్చని గతంలో వచ్చిన నివేదికలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి నేతలతో ఢిల్లీలో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రాష్ట్రంలోని వివిధ నాయకుల అభిప్రాయాలను సమన్వయం చేయడం, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించడం, పార్టీ కార్యక్రమాలకు ఒకే కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సమావేశంలో అంతర్గత విభేదాలపై చర్చ జరుగుతుందా, కొత్త బాధ్యతలు అప్పగిస్తారా అన్నది అధికారిక సమాచారం వెలువడితేనే స్పష్టమవుతుంది. తెలంగాణలో బీజేపీ తన రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచుకోవాలంటే జాతీయ నాయకత్వం నుంచి వచ్చే ఆదేశాలతోపాటు రాష్ట్ర ప్రజల సమస్యలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది. స్థానిక ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నిర్మాణం, ప్రజా ఉద్యమాలు, నాయకుల మధ్య సమన్వయం.. ఈ నాలుగు అంశాలు పార్టీ భవిష్యత్ రాజకీయ ప్రణాళికలో కీలకంగా మారే అవకాశం ఉంది. అందుకే ఇప్పుడు అందరి దృష్టి ఢిల్లీ సమావేశంపై ఉంది. ఈ భేటీ సాధారణ సమీక్షకే పరిమితమవుతుందా? లేక తెలంగాణ బీజేపీ రాజకీయ కార్యాచరణలో కొత్త మార్పులకు నాంది పలుకుతుందా? అనేది సమావేశం అనంతరం వెలువడే ప్రకటనలు, ఆ తర్వాత రాష్ట్రంలో పార్టీ చేపట్టే కార్యక్రమాలను బట్టి అర్థమవుతుంది. మొత్తానికి తెలంగాణ బీజేపీలో ఏదో జరుగుతోందన్న ఆసక్తి వెనుక ప్రధాన ప్రశ్న ఒక్కటే ? అధిష్టానం రూపొందించే వ్యూహాన్ని రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలు చేస్తుంది? దానికి సమాధానం ఢిల్లీ భేటీ తర్వాత పార్టీ తీసుకునే నిర్ణయాల్లోనే కనిపించనుంది.

ఒకే రోజు పరీక్షలా...

హైదరాబాద్, : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రోడ్లు మరియు భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షల తేదీలు, అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే జూనియర్ ఇంజనీర్ పరీక్షల తేదీలు ఒకే రోజు రావడంతో అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు అందాయి. నవంబర్ 6, 7 తేదీల్లో జరగాల్సిన టీజీపీఎస్సీ ఏఈ పరీక్ష తేదీలు, నవంబర్ 2 నుంచి 6 వరకు షెడ్యూల్ చేయబడిన ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ పరీక్ష తేదీలతో క్లాష్ అవుతున్నట్లు అభ్యర్థులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, ఎస్సెస్సీ ఛైర్మన్‌తో స్వయంగా మాట్లాడి అభ్యర్థుల ఇబ్బందిని పరిష్కరించేందుకు చొరవ చూపారు. ఈ పరీక్షల క్లాష్‌ను పరిష్కరించే క్రమంలో, ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ పరీక్ష తేదీ నవంబర్ 6, 2026గా కేటాయించబడి, టీజీపీఎస్సీ ఏఈ పరీక్ష కూడా అదే రోజు రావడం వల్ల నష్టపోతున్న అభ్యర్థుల కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పించారు. నవంబర్ 6వ తేదీన ఎస్సెస్సీ జూనియర్ ఇంజనీర్ (సివిల్) పరీక్షను కలిగి ఉండి, టీజీపీఎస్సీ ఏఈ (సివిల్) పరీక్షకు కూడా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కొన్ని నిర్దిష్ట పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ ఎస్సెస్సీ జెఈ హాల్ టికెట్ కాపీ (నవంబర్ 6 తేది ఉన్నది), టీజీపీఎస్సీ ఏఈ నోటిఫికేషన్ అప్లికేషన్ కాపీ మరియు టీజీపీఎస్సీ వన్ టైమ్ రిజిస్ట్రేషన్ ఐడీలను సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఈ పత్రాలను అక్టోబర్ 30, 2026 సాయంత్రం 5 గంటలలోపు టీజీపీఎస్సీ ఆఫీస్‌లోని హెల్ప్ డెస్క్ ద్వారా లేదా ష్ట్రవశ్రీజూటవబఎఏబిణజూబఞ.ణనీల.తిని మెయిల్ ఐడీకి పంపాలని సూచించారు. అభ్యర్థులు ఏ ఒక్కరు కూడా మంచి అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో పరిశీలన తర్వాత సాధ్యమైనంత వరకు నవంబర్ 7, 2026న టీజీపీఎస్సీ ఏఈ పరీక్షను రాయడానికి తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు కమిషన్ అధికారికంగా వెల్లడించింది. అభ్యర్థులు గడువులోగా తమ డాక్యుమెంట్లను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీడీపీ కార్యక్రమాలకు పుట్టా మహేష్ దూరం



ఏలూరు, విజయవాడ, ,: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ డ్రగ్స్ కేసులో పట్టుబడటంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అత్యంత కఠినంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణ, నైతిక విలువల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక సమర్పించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి ఆరోపణలు రావడం పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తుందని ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం తక్షణమే రంగంలోకి దిగింది. ఎంపీ పుట్టా మహేష్‌ను పార్టీ కార్యక్రమాలన్నింటికీ తక్షణమే దూరం పెడుతున్నట్లు ప్రకటించింది. రాజకీయాలకు అతీతంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్న తరుణంలో, సొంత పార్టీ ఎంపీపైనే ఇలాంటి ఆరోపణలు రావడంతో అధిష్టానం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. కేసు విచారణ పూర్తయ్యే వరకు ఆయన పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిషేధం విధించినట్లు సమాచారం. అంతేకాకుండా, ఈ ఘటనపై వివరణ కోరుతూ పుట్టా మహేష్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పల్లా శ్రీనివాసరావును చంద్రబాబు ఆదేశించారు. నిర్దేశిత సమయంలోగా తనపై వచ్చిన ఆరోపణలపై తగిన వివరణ ఇవ్వాలని, ఒకవేళ అది సంతృప్తికరంగా లేకపోతే తదుపరి చర్యలు ఉంటాయని పార్టీ వర్గాలు హెచ్చరించా యి. సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అల్లుడు అయినప్పటికీ, పార్టీ నిబంధనల విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదని చంద్రబాబు ఈ చర్య ద్వారా సంకేతాలు పంపారు. ఎంపీ వివరణ అనంతరం పార్టీ ఇంకా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అంతా పొలిటికల్ ఫ్యామిలీ...: గ్స్ కేసులో పట్టుబడ్డ పుట్టా మహేష్ వారసత్వమే అర్హతగా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయనకు ఎంపీగా టిక్కెట్ కేటాయించడంలో బలమైన రాజకీయ వారసత్వం, సీనియర్ నేతల అండదండలు కీలక పాత్ర పోషించాయి. ఆయన తండ్రి పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా, టీటీడీ మాజీ ఛైర్మన్‌గా పనిచేయడం మహేష్‌కు రాజకీయ ఓనమాలు నేర్పింది. ప్రస్తుతం ఆయన మైదుకూరు ఎమ్మెల్యేగా ఉన్నారు. మహేష్ కుమార్ కేవలం తన తండ్రి వారసుడిగానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో దిగ్గజ నేతగా పేరొందిన యనమల రామకృష్ణుడికి అల్లుడు కావడం ఆయన రాజకీయ బలాన్ని రెట్టింపు చేసింది. యనమల వంటి వ్యూహకర్త కుటుంబంతో బంధుత్వం ఉండటం వల్ల పార్టీ అధిష్టానం వద్ద మహేష్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సమీకరణాల వల్లే యువకుడైనప్పటికీ, 2024 ఎన్నికల్లో ఏలూరు వంటి కీలకమైన పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసే అవకాశం ఆయనకు దక్కింది. అదే సమయంలో తెలంగాణలోని బలమైన యాదవ సామాజిక వర్గ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబంతో ఉన్న వియ్యం కూడా మహేష్‌కు అదనపు బలాన్ని చేకూర్చింది.

టీడీపీకి అస్త్రంగా యలహంక ప్యాలెస్



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి కుటుంబ వివాదం చర్చనీయాంశంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన 'కంస మామ' వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో తన కుమార్తె అంజలి రెడ్డి వివాహం నిర్వహించుకోవడానికి అనుమతి ఇవ్వలేదంటూ జగన్‌పై వస్తున్న కథనాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పటికే రాజకీయ ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొంటున్న జగన్‌కు, కుటుంబ వ్యవహారాలు మరో కొత్త ఇబ్బందిగా మారుతున్నాయనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహాన్ని బెంగళూరులోని కుటుంబానికి చెందిన యలహంక ప్యాలెస్‌లో నిర్వహించాలని భావించినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, ఆ భవనాన్ని ఉపయోగించుకునేందుకు జగన్ అనుమతి నిరాకరించినట్లు పలు కథనాలు పేర్కొంటున్నాయి. భద్రత, వ్యక్తిగత గోప్యత వంటి అంశాలను ఇందుకు కారణాలుగా చూపినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో వైఎస్ విజయమ్మ కూడా జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు వార్తలు రావడంతో వివాదం మరింత విస్తృతమైంది. అయితే, ఈ పరిణామాలపై కుటుంబ సభ్యుల నుంచి వెలువడే అధికారిక వివరణలు, వాస్తవ పరిస్థితులు పూర్తిగా స్పష్టమయ్యే వరకు ప్రచారంలో ఉన్న అంశాలను నిర్ధారిత వాస్తవాలుగా చూడలేం. అయినప్పటికీ, ఈ వివాదం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా చంద్రబాబు చేసిన 'కంస మామ' వ్యాఖ్య ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులిమింది. జగన్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకున్న ఈ వ్యాఖ్య సామాజిక మాధ్యమాల్లోనూ చర్చనీయాంశమైంది. జగన్ రాజకీయ ప్రస్థానంలో షర్మిల పాత్రను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభ దశలో కీలకంగా భావిస్తారు. పార్టీ బలోపేతం కోసం ఆమె రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. జగన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. కుటుంబం, రాజకీయాలు రెండింటిలోనూ ఒకప్పుడు కనిపించిన ఈ అనుబంధం ఇప్పుడు తీవ్ర విభేదాల కారణంగా చర్చకు వస్తోంది. కాలక్రమేణా జగన్, షర్మిల మధ్య రాజకీయ విభేదాలు పెరిగాయి. షర్మిల కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టడం, ఏపీ రాజకీయాల్లో జగన్‌కు వ్యతిరేకంగా తన స్వరాన్ని వినిపించడం ఈ దూరాన్ని మరింత పెంచిన పరిణామాలుగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పుడు కుటుంబ ఆస్తులు, వాటి వినియోగం వంటి అంశాలు కూడా వివాదంలోకి రావడంతో ఈ వ్యవహారం రాజకీయాలకు అతీతంగా కుటుంబ సంబంధాలపైనా ప్రభావం చూపుతోంది. ఆస్తులకు సంబంధించిన వివాదాలు న్యాయపరమైన వేదికలకు చేరినట్లు వచ్చిన వార్తలు ఈ సమస్య ఎంత సంక్లిష్టంగా మారిందో తెలియజేస్తున్నాయి. ప్రజల కోసం పోరాడే నాయకుడిగా, రాజకీయ ప్రత్యర్థులను ధీటుగా ఎదుర్కొనే వ్యక్తిగా జగన్ తన రాజకీయ ప్రతిష్ఠను నిర్మించుకున్నారు. అయితే, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివాదాలు పదేపదే బహిరంగ చర్చకు రావడం ఆయన ప్రత్యర్థులకు విమర్శలు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. ముఖ్యంగా కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు రాజకీయ వేదికలపై ప్రస్తావనకు రావడం ప్రజల్లో భిన్నమైన అభిప్రాయాలకు దారితీయవచ్చు. చంద్రబాబు నాయుడు ఈ వివాదాన్ని జగన్‌పై రాజకీయ విమర్శలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ప్రాజెక్టుకు మోదీ పచ్చ జెండా

ఒంగోలు,: ఏపీకి కేంద్రం భారీ చేయూత అందింది. రాష్ట్రంలో విద్యుత్ ప్రసార వ్యవస్థను ఆధునికీకరించే దిశగా రూ. 27,370 కోట్ల వ్యయంతో చేపట్టే 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ప్రాజెక్టుకు మోదీ సర్కార్ పచ్చ జెండా ఊపింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7,872 సర్క్యూట్ కిలోమీటర్ల మేర కొత్త కరెంట్ లైన్లను వేసేందుకు, అలాగే రామాయపట్నం, కొప్పాక ప్రాంతాల్లో కొత్తగా 400 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటుకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. అనుకున్న విధంగా ఈ గ్రీన్ కారిడార్ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కితే... చాలా రకాల ప్రయోజనాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం భారీ సాయం అందించింది. ముఖ్యంగా పునరుత్పాదక ఇంధన రంగానికి కేంద్రం భారీ ఊతం ఇచ్చింది. రాష్ట్రంలో విద్యుత్ ప్రసార వ్యవస్థను ఆధునికీకరించే దిశగా ఏకంగా రూ. 27,370 కోట్ల వ్యయంతో చేపట్టే 'గ్రీన్ ఎనర్జీ కారిడార్-3 ప్రాజెక్టుకు మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సోలార్, పవన విద్యుత్‌తో పాటు పంప్డ్ స్టోరేజ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కరెంట్‌ను నేరుగా మెయిన్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7,872 సర్క్యూట్ కిలోమీటర్ల మేర కొత్త కరెంట్ లైన్లను వేసేందుకు, అదే విధంగా రామాయపట్నం, కొప్పాక ప్రాంతాల్లో కొత్తగా 400 కేవీ సబ్‌స్టేషన్లను ఏర్పాటుకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. వీటి ద్వారా మొత్తం 9,500 ఓఎం అదనపు విద్యుత్ ప్రసార సామర్థ్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా తీరప్రాంతాల్లోని పోర్టులు, పారిశ్రామిక వాడలకు నిరంతర, నాణ్యమైన కరెంట్‌ను అందించాలన్న లక్ష్యంతో రామాయపట్నం సబ్‌స్టేషన్ కీలకంగా మారనుంది. ఈ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పనులన్నింటినీ 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేసింది. అనుకున్న విధంగా ఈ గ్రీన్ కారిడార్ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కితే... చాలా రకాల ప్రయోజనాలు ఉంటాయి. ఇందులో ఏర్పాటు చేసే భారీ బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల ద్వారా పగటి పూట ఉత్పత్తి అయిన కరెంట్‌ను స్టోరేజ్ చేసి రాత్రి పూట లేదా డిమాండ్ ఎక్కువగా ఉన్న సమయంలో వాడుకోవచ్చు. దీంతో ఎండాకాలంలో తరచుగా ఎదుర్కొనే పవర్ కట్స్ తగ్గుతాయి. అదే విధంగా గాలి, సూర్యరశ్మీతో ఉత్పత్తి చేసే కరెంట్ ద్వారా చౌకగా లభిస్తుంది. ఈ మేరకు సామాన్యుల కరెంటు బిల్లుల పెంపు భారం తగ్గుతుంది. శిలాజ ఇంధనాల వాడకం తగ్గడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. ఈ భారీ కారిడార్, బ్యాటరీ ప్లాంట్ల నిర్మాణం వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అంటే ఈ ప్రాజెక్ట్ వల్ల పరోక్షంగా, ప్రత్యక్షంగా కూడా అనేక ఉపయోగాలు ఉంటాయి.

ఆ గ్రామ జనాభా 1,500.. 3 నెలల్లో 27,000కుపైగా జననాలు!



ముంబై: ఆ గ్రామ జనాభా కేవలం 1,500. అయితే మూడు నెలల్లో 27,000కు పైగా జననాలు అక్కడ నమోదయ్యాయి. ఈ విషయం తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అర్ని తహసీల్‌లోని షెండురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్య కేవ లంమూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యా యి. కాగా,ఈ విషయం తెలిసిజిల్లా ఆరోగ్యఅధికారులుషాక్ అయ్యా రు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు.

గ్రామ పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననా లు, ఏడు మరణాలు గ్రామపంచాయతీ పరిధికి వెలుపలఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతోపాటుపలు సెక్షన్ల కింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీసీనియర్ నేత కిరీట్‌సోమయ్య ఆ గ్రామాన్ని సందర్శి ంచారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదు లన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

యూపీఐ లావాదేవీల డేటాను సేకరించనున్న కేంద్రం...



దేశవ్యాప్తంగా యూపీఐ ద్వారా జరిగే లావాదేవీలకు సంబంధించిన డేటాను సేకరించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, క్లినిక్‌లలో జరిగే ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరించడం ద్వారా విద్య, వైద్య రంగాల్లో నెలవారీ ఖర్చులపై స్పష్టమైన సమాచారం పొందాలని కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ప్రస్తుతం యూపీఐ లావాదేవీల ఆధారంగా ప్రజలు డబ్బును ఏ రంగాల్లో, ఎలా ఖర్చు చేస్తున్నారనే విషయంపై కేంద్రం అంచనాలు వేస్తోంది. కొత్త ప్రతిపాదన అమల్లోకి వస్తే విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రతి నెల జరిగే లావాదేవీలపై మరింత కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఐ లావాదేవీల్లో ప్రతి వ్యాపార సంస్థకు ప్రత్యేకమైన వ్యాపారి వర్గీకరణ కోడ్ ఉంటుంది. ఈ కోడ్‌ల ఆధారంగా ప్రైవేట్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, వృత్తి విద్యా సంస్థలు వసూలు చేసే ఫీజులు, ఆసుపత్రులు, క్లినిక్‌లలో జరిగే చెల్లింపులను గుర్తించవచ్చని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల సేవల రంగానికి సంబంధించిన గణాంకాల్లో ఉన్న లోటును భర్తీ చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రతిపాదనపై గోప్యతకు సంబంధించిన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తుల ఆర్థిక లావాదేవీల వివరాలను పెద్ద స్థాయిలో సేకరించడం వల్ల వారి వ్యక్తిగత సమాచారానికి భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆసుపత్రులు, క్లినిక్‌లకు చేసిన చెల్లింపుల ద్వారా వ్యక్తుల ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన వివరాలను పరోక్షంగా తెలుసుకునే అవకాశం ఉందనే ఆందోళనలు ఉన్నాయి. ఆర్థిక సమాచారాన్ని సేకరించే పేరుతో ప్రజల రోజువారీ లావాదేవీలలో జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా విద్యా సంస్థలకు చేసిన చెల్లింపుల ద్వారా విద్యార్థులు, వారి కుటుంబాలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

భారత వృద్ధి రేటును పెంచిన ప్రపంచ బ్యాంకు



అంతర్జాతీయంగా పెరుగుతున్న ఇంధన ధరలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ భారత ఆర్థికవ్యవస్థ అంచనాలను తలకిందులు చేస్తూ మెరుగైన వృద్ధిని నమోదు చేస్తోంది. దేశీయంగా వినియోగం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి నిలకడగా ఉండటంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాను 6.6 శాతం నుండి ఏకంగా 7.1 శాతానికి పెంచుతున్నట్టు ప్రపంచ బ్యాంక్ తెలిపింది. భారత్ ప్రభావంతో దక్షిణాసియా ప్రాంత మొత్తం వృద్ధి కూడా 60 బేసిస్ పాయింట్లు పెరిగి 6.9 శాతానికి చేరింది. ఇరాన్ ప్రాంతంలో అమెరికా-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల వల్ల చమురు సరఫరాకు ఆటంకం కలిగినప్పటికీ, విదేశాల నుంచి వచ్చిన రెమిటెన్సులు, ప్రజల డిమాండ్ ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా తట్టుకోవడానికి దోహదపడ్డాయని ప్రపంచ బ్యాంక్ అభిప్రాయపడింది.

అయితే రాబోయే రోజుల్లో ఈ పురోగతికి కొన్ని సవాళ్లు పొంచి ఉన్నాయని వరల్డ్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ ఫ్రాంజిస్కా ఓన్స్‌సోర్జ్ హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ద్రవ్యోల్బణ ప్రభావం ఆర్థికవ్యవస్థపై స్పష్టంగా కనిపించడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుంది, కాబట్టి 2027 వరకు ధరల ఒత్తిడి కొనసాగవచ్చు. దీనికి తోడు ఎల్ నినో వల్ల వ్యవసాయం దెబ్బతింటే, గ్రామీణ డిమాండ్ తగ్గే ప్రమాదముంది. దీన్ని దాటుకుని, భవిష్యత్తులో వేగవంతమైన ఆర్థిక పురోగతితో పాటు ఉపాధి అవకాశాలను సృష్టించాలంటే ఏఐ వినియోగాన్ని మరింత వేగవంతం చేయాలని ప్రపంచ బ్యాంక్ సూచించింది.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈక్విటీ బూస్ట్



దేశీయ తయారీ రంగానికి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎస్ఎంఈలకు) ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

2026-27 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన రూ.10,000 కోట్ల 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్' కేటాయింపునకు కేంద్ర మంత్రివర్గం మంగళవారం తుది ఆమోదం తెలిపింది. ఈ నిధిని 'ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్' (ఏఐఎఫ్) రూపంలో ఏర్పాటు చేసి, వృద్ధి దశలో ఉన్న పరిశ్రమలకు నేరుగా ఈక్విటీ పెట్టుబడులను అందజేస్తారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా నిధులు కేవలం ప్రారంభ దశ స్టార్టప్‌లు, మైక్రో సంస్థలకే సరిపోతున్నాయి. కానీ ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తూ వ్యాపారాన్ని మరింత విస్తరించుకోవాలని, సరికొత్త సాంకేతికతను అందుకోవాలని, అంతర్జాతీయంగా కొత్త కంపెనీలను కొనుగోలు చేయాలని భావిస్తున్న సంస్థలకు అవసరమైన దీర్ఘకాలిక మూలధనాన్ని అందించడమే ఈ ఫండ్ ప్రధాన లక్ష్యం.

ఈ కేటాయింపుల్లో సింహభాగం తయారీ రంగంలో ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలకే అందుతుంది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని పారిశ్రామిక క్లస్టర్లలో నడుస్తున్న పరిశ్రమలను పరిగణనలోకి తీసుకుంటారు. చిన్న నగరాల్లోని క్లస్టర్లలో ఈ పెట్టుబడులు రావడం వల్ల స్థానిక సప్లై చైన్‌లు బలపడటమే కాకుండా కొత్త ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పరిశ్రమల ఉత్పాదకతను పెంచడం, ఎగుమతులను వేగవంతం చేయడం, భారతీయ ఎస్ఎంఈలకు ప్రపంచ సప్లై చైన్‌లలో విలీనం చేయడం ద్వారా దేశీయ ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

హోమ్, కార్ లోన్లు ఉన్నవారికి బిగ్ షాక్...



- రెపో రేటు పెంచిన ఆర్‌బీఐ

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మూడు రోజుల పాటు నిర్వహించిన ద్రవ్యపరపతి విధాన సమీక్ష (ఎంపీసీ) సమావేశం ముగిసింది. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడిస్తూ ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా రుణాలు తీసుకునేవారికి కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఆర్‌బీఐ అందరినీ గ్రాహ్యంతికి గురిచేస్తూ కీలక వడ్డీ రేటైన 'రెపో రేటు'ను పెంచుతున్నట్లు ప్రకటించింది. దాదాపు 25 బేసిస్ పాయింట్ల (బీపీఎస్) మేర పెంచడంతో రెపో రేటు ఇప్పుడు 5.50 శాతానికి చేరింది. నిజానికి గడిచిన దాదాపు మూడున్నరేళ్లుగా ఈ రేటు 5.25 శాతం వద్దే స్థిరంగా కొనసాగుతూ వచ్చింది. ఇప్పుడు సెంట్రల్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంతో హోమ్ లోన్లు, కార్ లోన్లు లేదా ఏవైనా ఇతర ఈఎంఐలు చెల్లిస్తున్న సామాన్యుల జేబులపై అదనపు భారం పడటం ఖాయంగా కనిపిస్తోంది. పశ్చిమాసియాలో చెలరేగిన యుద్ధ మేఘాలు, అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు అమాంతం పెరిగిపోవడాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరగడం, ఇంధన ధరల భారం నుంచి నిత్యావసరాలు, ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే ఎంపీసీ సభ్యులందరూ కలిసి రెపో రేటును పెంచాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది 2026లో ఆర్‌బీఐ జరిపిన నాలుగో ఎంపీసీ సమావేశం ఇది. అంతకుముందు ఏప్రిల్, జూన్, ఆగస్టు నెలల్లో జరిగిన సమీక్షల్లో రెపో రేటును మార్చకుండా 5.25 శాతం వద్దే యథాతథంగా ఉంచారు. అయితే, ముడి చమురు ధరల్లో మంటలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని చూస్తుంటే ఈసారి ఆర్‌బీఐ ఖచ్చితంగా 25 బీపీఎస్ మేర వడ్డీ రేట్లను పెంచుతుందని ఆర్థిక నిపుణులు ముందే ఊహించారు. అందరూ అనుకున్నట్లుగానే ఇప్పుడు కేంద్ర బ్యాంక్ కూడా అదే నిర్ణయానికి ముద్ర వేసింది.

అసలు ఏమిటీ 'రెపో రేట్'? దీనివల్ల సాధారణ ప్రజలపై ఎలాంటి ప్రభావం పడుతుంది? చాలా సులభంగా చెప్పుకోవాలంటే.. కమర్షియల్ బ్యాంకులు తమ అత్యవసర స్వల్పకాలిక అవసరాల కోసం ఆర్‌బీఐ నుంచి తీసుకునే రుణాలపై చెల్లించే వడ్డీ రేటునే 'రెపో రేట్' అంటారు. ప్రతీ రెండు నెలలకోసారి ఆర్‌బీఐ ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ రేటు పెరిగినా తగ్గినా దాని ప్రభావం నేరుగా లోన్లు తీసుకున్న సామాన్యులపైనే పడుతుంది. ఆర్‌బీఐ రెపో రేటును పెంచితే బ్యాంకులు పొందే రుణాలు పెరుగుతాయి. దాంతో బ్యాంకులు ఆ భారానంతా తమ కస్టమర్లపైకి నెట్టేస్తాయి. ఫలితంగా మనం తీసుకునే హోమ్, పర్సనల్, కార్ లోన్లపై వడ్డీ రేట్లు పెరిగి ఈఎంఐలు పెరుగుతాయి. ఒకవేళ రెపో రేటును తగ్గిస్తే లోన్లు చౌకగా మారి ఈఎంఐ భారం తగ్గుతుంది. కానీ ఈసారి రేట్లు పెరగడంతో సామాన్యుల నెలవారీ బడ్జెట్‌పై దెబ్బపడనుంది.

మరోసారి పెరగనున్న టెలికాం రీఛార్జ్ ధరలు!

టెలికాం యూజర్ల జేబులకు త్వరలోనే పెద్ద చిల్లు పడనుంది. దేశీయ టెలికాం రంగంలో పోటీ తగ్గి, మార్కెట్ స్థిరంగా ఉండటంతో రాబోయే 4 నుండి 5 నెలల్లో మొబైల్ రీఛార్జ్ ధరలను మరో 12 నుండి 15 శాతం వరకు పెంచేందుకు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు సిద్ధమవుతున్నాయి.

దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ కవరేజీని వేగంగా విస్తరించడం, హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తేవడం, కంపెనీల నెట్‌వర్క్ నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరగడమే ఈ టారిఫ్ పెంపునకు ప్రధాన కారణం.

దీనికి తోడు ప్రతి వినియోగదారుడి నుండి వచ్చే సగటు ఆదాయాన్ని (ఆర్పు) పెంచుకోవాలని కంపెనీలు భావిస్తుండటంతో, నెలవారీ రీఛార్జ్ ప్లాన్ల ధరలు మరింత ప్రియం కానున్నాయి. ఇప్పటికే పెరిగిన ఖర్చులతో సతమతమవుతున్న సామాన్యులు, డిజిటల్ వినియోగదారులపై ఈ తాజా టారిఫ్ బాదుడు అదనపు ఆర్థిక భారంగా మారనుంది. ఇప్పటికే,



జూన్ తర్వాత జియో కొత్తగా 80 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను చేర్చుకొని తన యూజర్ బేస్‌ను 54.1 కోట్లకు పెంచుకోగా, ఆర్పు నెలకు రూ. 218కి చేరింది. అలాగే భారతీ ఎయిర్‌టెల్ 30 లక్షల కొత్త సబ్‌స్క్రైబర్లతో మొత్తం 38 కోట్లకు చేరడంతో పాటు, పరిశ్రమలోనే అత్యధికంగా రూ. 269 ఆర్పుని నమోదు చేసింది.

పుంజుకున్న స్టాక్ మార్కెట్ .. సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో



వరుస నష్టాల తర్వాత భారత స్టాక్ మార్కెట్ సోమవారం లాభాల్లోకి వచ్చింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు భారీగా పుంజుకున్నాయి.

ఉదయం సెన్సెక్స్ 643.98 పాయింట్లు లేదా 0.90 శాతం లాభపడి 72,451 వద్దకు చేరింది. నిఫ్టీ 50 సూచీ 164.85 పాయింట్లు లేదా 0.74 శాతం పెరిగి 22,582 వద్ద ట్రేడైంది. నిఫ్టీ లాభాల్లో కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ రంగాల సూచీలు కీలకంగా నిలిచాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ కూడా కొనుగోళ్ల మద్దతుతో లాభపడ్డాయి. అనూప్ బాగ్చీని కొత్త సీఈఓగా నియమించినట్లు ప్రకటించిన నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు కూడా లాభాల్లో ట్రేడయ్యాయి.అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు దేశీయ మార్కెట్లకు మద్దతుగా నిలిచాయి. ముడి చమురు ధరలు తగ్గడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశాలు తగ్గడం పెట్టుబడిదారుల్లో ఆందోళనలను కొంతమేర తగ్గించాయి. అయితే, గత వారం మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 1,986 పాయింట్లు, నిఫ్టీ 719 పాయింట్లు కోల్పోయాయి. దీంతో వరుసగా ఎనిమిదో వారాన్ని కూడా నష్టాలతో ముగించాయి. గత 25 ఏళ్లలో ఇదే అత్యంత సుదీర్ఘమైన వారపు పతనంగా నమోదైంది.

ఎన్ఎస్ఇ షేర్ 9 శాతం పతనం..!



నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) షేర్ లిస్టింగ్ రోజు నమోదైన లాభాలను కోల్పోయి ఐపిఒ ధర కంటే దిగువకు పడిపోయింది. సెప్టెంబర్ 24న రూ.1,785 ఐపిఒ ధరతో పోలిస్తే స్వల్ప లాభంతో రూ.1,800 వద్ద లిస్టయిన షేరు.. అదే రోజు రూ.1,878 గరిష్ఠాన్ని తాకింది. దీంతో ఎన్ఎస్ఇ మార్కెట్ విలువ రూ.4.64 లక్షల కోట్లకు చేరింది. అయితే ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సోమవారం షేరు రూ.1,712 కనిష్ఠానికి పడిపోయింది. లిస్టింగ్ గరిష్ఠంతో పోలిస్తే దాదాపు 9 శాతం, ఐపిఒ ధరతో పోలిస్తే 4 శాతం నష్టపోయింది. షేరు పతనంతో ఎన్ఎస్ఇ గరిష్ఠ మార్కెట్ విలువ నుంచి దాదాపు రూ.41,000 కోట్ల సంపద ఆవిరైంది. ప్రస్తుతం సుమారు రూ.4.27 లక్షల కోట్ల మార్కెట్ విలువతో దేశంలోని అత్యంత విలువైన కంపెనీల జాబితాలో 12వ స్థానానికి పడిపోయింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గడం, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిశాయి. మంగళవారం సెన్సెక్స్ 685.34 పాయింట్లు పెరిగి 73,067.81కు చేరింది. నిఫ్టీ 220.35 పాయింట్లు లాభపడి 22,776.10 వద్ద ముగిసింది. రూపాయి విలువ డాలర్‌కు 96.43గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ చమురు ధర 98.64 డాలర్లుగా నమోదయ్యింది.

రిలయన్స్ క్యాంపా డ్రింక్స్‌కు ఢిల్లీ హైకోర్టు బిగ్ రిలీఫ్



ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలికంగా పెద్ద ఊరట లభించింది. తమ 'క్యాంపా' ఉత్పత్తులను 'ఎనర్జీ డ్రింక్స్' పేరుతో మార్కెట్‌లో విక్రయించడం కొనసాగించడానికి కోర్టు అనుమతినిచ్చింది. ల భారత ఆహార భద్రతా మండలి (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ అక్టోబర్ 1న పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసును విచారించిన హైకోర్టు, రిలయన్స్‌పై చర్యలు తీసుకునే ముందు ఎందుకు ముందస్తు నోటీసు ఇవ్వలేదని ఎఫ్ఎస్ఎస్ఏఐని ప్రశ్నించింది. అలాగే తన తప్పును దిద్దుకోవడానికి సమయం ఉందని వ్యాఖ్యానించిన కోర్టు, తదుపరి విచారణను నవంబర్ 5కి వాయిదా వేసింది. ఇదే అంశంపై పెప్సికో, మాన్‌స్టర్ బెవరేజ్ వంటి దిగ్గజ కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్లను కూడా అదే రోజున విచారించనుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ తీసుకున్న నిర్ణయం వల్ల తమ వ్యాపారానికి భారీ నష్టం వాటిల్లిందని రిలయన్స్ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. మార్కెట్‌లో ఎనర్జీ డ్రింక్ అని ముద్రించిన 16.8 కోట్ల క్యాన్లు, 1.2 కోట్ల బాటిళ్ల స్టాక్ నిలిచిపోవడంతో పాటు మరో 7.6 కోట్ల ప్యాకేజింగ్ మెటీరియల్ వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది.

సీఎం రేవంత్ రెడ్డి ఆఖరి అస్త్రం.. గులాబీ బాస్ కొత్తవ్యూహం ఏమిటి..?



మెదక్, : కేసీఆర్ సభకు వస్తారు. కానీ సీఎంగానే అసెంబ్లీలో అడుగు పెడుతారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పిన మాట ఇది. చిల్లర మాటలు మాట్లాడే వారి ముందుకొచ్చి తాను సభలో పాల్గొనాలా.? అంటూ గులాబీ బాస్ కూడా సభకు రాబోనని తేల్చి చెప్పేశారు. ఇన్నాళ్లు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని డిమాండ్లు చేసినా..ఎన్ని ఎత్తులు వేసినా..ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఆఖరి అస్త్రాన్ని బయటికి తీశారన్న ప్రచారం నడుస్తోంది. ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే రేవంత్ టార్గెట్ అని..అందుకోసం ఏ అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదంటున్నారు.ఆ మాట కొస్తే కొత్త కొత్త పొలిటికల్ వెపన్స్‌ను బయటికి తీస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆయన ఫాంహౌస్ ల్యాండ్స్‌లో దళితుల భూమి ఉందంటూ ఏకంగా విచారణకు ఆదేశించారు. ఆల్రెడీ ఎంక్వైరీ జరుగుతోంది. రెవెన్యూ అధికారులు ఫీల్డ్ విజిట్ కూడా చేశారు. అదంతా అడ్మినిస్ట్రేషన్ ప్రాసెస్ కాగా .. కాంగ్రెస్ ఎంపీలు కేసీఆర్ ఫాంహౌస్ పరిశీలనకు వెళ్లడం మరో రాజకీయ ఎత్తుగడ అన్న టాక్ నడుస్తోంది. ఎంపీలు వెళ్లి అక్కడ చేసేదేం లేదని..జస్ట్ మీడియాలో హైప్ కోసం..కేసీఆర్ ఆస్తులు సంపాదించారని ఎక్స్‌పోజ్ చేసే ఎజెండాలో భాగంగానే ఫాంహౌస్ పర్యటన పెట్టుకున్నారని అంటున్నారు.ప్రతీసారి వన్స్ మోర్ అంటూ కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ చేస్తూ వస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పదేళ్ల పాలనలో తెలంగాణకు బీఆర్ఎస్ ఏం చేసిందో..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో ఏం జరిగిందో..అసెంబ్లీలో ప్రజల ముందే చర్చిద్దామంటూ ఆ మధ్య సవాల్ చేశారు రేవంత్. చర్చలో తాను ఓడిపోతే ప్రజలకు క్షమాపణ చెబుతానని..కేసీఆర్ ఓడిపోతే ఫాంహౌస్‌కే పరిమితం అవుతారా అని ఛాలెంజ్ చేసిన సందర్భాలున్నాయి. కేసీఆర్ సభకు వస్తే ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత కూడా తనదంటూ చెప్పుకొచ్చారు.ఇదంతా ఓ ఎత్తు అయితే..ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ కేసు..ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ.. మరోవైపు కాళేశ్వరం దర్యాప్తు..ఇలా రకరకాల ఇష్యూస్‌తో కేసీఆర్ మౌనాన్ని బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు సీఎం. అయినా నో కామెంట్ అంటూ సైలెంట్‌గా ఉంటూ వచ్చారు కేసీఆర్. ఫాంహౌస్‌లో నేతలతో భేటీ అయినా..పబ్లిక్ మీటింగ్‌లకు అటెండ్ అయినా..ఎక్కడా రేవంత్ పేరు తీయకుండానే ఈ ప్రభుత్వ పనితీరు బాలేదని..ప్రజలు సంతోషంగా లేరని చెప్పుకొంటూ వస్తున్నారు కేసీఆర్. దీంతో ఇన్నాళ్లు రేవంత్ వేసిన ఎత్తులేవి వర్కౌట్ కాలేదు. ప్రభుత్వం, సీఎం రేవంత్ చేసిన ఏ ఆరోపణపై కేసీఆర్ బయటికి వచ్చి రియాక్ట్ కాలేదు. ఈ నేపథ్యంలోనే రేవంత్ ఫైనల్ పంచ్ ఇచ్చేందుకు ఫాంహౌస్ ల్యాండ్స్ చుట్టూ ఎంక్వైరీ అంటూ రచ్చకు తెరలేపారని అంటున్నారు.అధికార పార్టీ నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా..రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు కేసీఆర్‌ను ఉద్దేశించి పర్సనల్ అటాక్ చేసినా..దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేసినా..గులాబీ బాస్ రియాక్ట్ అయిన దాఖలాలు లేవు. సీఎం రేవంత్ రెడ్డి పేరును కూడా ప్రస్తావించకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారన్న ఒపీనియన్స్ ఉన్నాయి. సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతలు అలిగేషన్స్‌కు సమాధానం చెప్పే బాధ్యతను కేటీఆర్, హరీశ్‌రావులే తీసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి స్థాయికి తామే సరిపోతామ్..కేసీఆర్ స్పందించాల్సిన అవసరం లేదని వాళ్లిద్దరే రివర్స్ అటాక్‌కు దిగుతున్నారు.కానీ రేవంత్ టార్గెట్ ఒక్కటే. కేసీఆర్ నోరు తెరిపించాలి. తన పేరు ప్రస్తావించి మాట్లాడే పరిస్థితి తీసుకురావాలి. అన్నింటికి మించి రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగానే తెలంగాణ పొలిటికల్ సినారియోలో డైలాగ్ వార్ కొనసాగాలనేది రేవంత్ మాస్టర్ ప్లాన్ అంటున్నారు. అందుకే సందర్భం దొరికిన ప్రతీసారి కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్నారని అంటున్నారు. సరిగ్గా ఎన్నికలకు ఏడాది ముందు కేసీఆర్ రంగంలోకి దిగాలని..అదే తమ ఎన్నికల అస్త్రమని బీఆర్ఎస్ భావిస్తోంది. అదే జరిగితే ఎన్నికల్లో కేసీఆర్‌కు సానుభూతి వచ్చే అవకాశం ఉంటుందని..

ఆలోపే కేసీఆర్ నోరు తెరిపించాలని రేవంత్ ప్లాన్ అని అంటున్నారు. దీంతో ఈ ఇద్దరి పోరాటం.. రసవత్తరంగా మారుతోంది.మరి ఈ సారి రేవంత్ వేసిన ల్యాండ్ ఎంక్వైరీపై కేసీఆర్ స్పందిస్తారా.? రేవంత్ ఫైనల్ పంచ్‌కు కేసీఆర్ మౌనం వీడుతారా.? ఇప్పటివరకు అనుసరిస్తున్న వ్యూహాన్నే కొనసాగిస్తారా.? ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది. ఒకవేళ కేసీఆర్ స్పందిస్తే..కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య రాజకీయ సమరం కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. స్పందించకపోతే..బ్లేమ్ గేమ్ వెపన్‌గా మలుచుకునేందుకు హస్తం పార్టీ రెడీ అవుతోంది. రేవంత్ లేవనెత్తిన ఈ ల్యాండ్ లడాయి ఎటు టర్న్ తీసుకుంటుందో చూడాలి మరి.

అభ్యర్థి ఎంపికపై బీఆర్ఎస్ కసరత్తు.. టికెట్ దక్కేదెవరికి..?



హైదరాబాద్, : దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక జరగడం దాదాపు ఖాయమైంది. బీఆర్ఎస్‌లో అప్పుడే ఖైరతాబాద్ బైపోల్‌పై చర్చ మొదలైంది. నిన్నటి వరకు దానం నాగేందర్‌పై పోరాటం చేసిన బీఆర్ఎస్..ఇప్పుడు అదే సీటును తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కసరత్తు స్టార్ట్ చేస్తోంది. అందుకే..అభ్యర్థి ఎంపికపై ఆచితూచి అడుగులు వేయాలని డిసైడ్ అయింది గులాబీ పార్టీ అధిష్టానం. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌లో ఖైరతాబాద్ టికెట్ ఆశిస్తున్న నేతలు.. ఎవరి ప్రయత్నాల్లో వాళ్లు బిజీ అయిపోయారట.పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన విష్ణుకు..నియోజకవర్గంతో ఉన్న పాత పరిచయాలు, పీజేఆర్ కుటుంబానికి ఉన్న రాజకీయ అనుబంధం తమకు కలిసొస్తుందని బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఖైరతాబాద్‌కు బైపోల్ వస్తే విష్ణువర్ధన్ రెడ్డిని బరిలో దింపే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు కూడా ఎప్పటినుంచో ప్రచారం ఉంది.గతంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన ఎమ్మెల్సీ దానోజు శ్రవణ్ పేరు కూడా టికెట్ రేసులో వినిపిస్తోంది. గతంలో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన శ్రవణ్..ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారు. నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో పాటు..బీసీ సామాజిక సమీకరణాలు కూడా తనకు అనుకూలంగా మారుతాయని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మరో నేత తలసాని సాయికిరణ్ పేరు ఈ రేసులోకి రావడం మరింత ఆసక్తి రేపుతోంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు సాయికిరణ్ యాదవ్ కూడా ఖైరతాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు టాక్.ఉపఎన్నిక రాబోతుందని ప్రచారం నడుస్తున్నప్పటి నుంచి సాయికిరణ్‌ను బరిలోకి దింపాలని తలసాని ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం నడిచింది. సంక్రాంతి సందర్భంగా ఖైరతాబాద్ పరిధిలో జరిగిన కార్యక్రమాల విషయంలోనూ తలసాని, దానం వర్గాల మధ్య పోటాపోటీ కనిపించిందన్న చర్చ అప్పట్లో జరిగింది. దీంతో ఖైరతాబాద్ ఉపఎన్నికలో తనయుడు సాయికిరణ్‌ను పోటీ చేయించేందుకు తలసాని శ్రీనివాస్ యాదవ్ అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది.తలసాని సాయికిరణ్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కంటెస్ట్ చేసి ఓడిపోయారు.మరోవైపు పార్టీ కోసం చాలాకాలంగా పనిచేస్తున్న మన్నె గోవర్ధన్ రెడ్డి పేరు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. 2014లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన మన్నె..2018, 2023లో దానం నాగేందర్‌కు అవకాశం ఇవ్వడంతో సీటు త్యాగం చేసి సహకరించారని ఆయన వర్గం చెబుతోంది. విష్ణువర్ధన్‌రెడ్డి..దాసోజు..సాయికిరణ్..మన్నె గోవర్ధన్‌రెడ్డి.. నలుగురి పేర్లు ఇప్పుడు ప్రచారంలో ఉన్నప్పటికీ..ఇక్కడే బీఆర్ఎస్ అసలు కసరత్తు మొదలుపెడుతుందట. ఎవరికి స్థానికంగా బలం ఉంది.? క్యాడర్‌ను నడిపించే సామర్థ్యం ఉన్న లీడర్లు ఎవరు.? సామాజిక సమీకరణాలు ఏంటి.? కాంగ్రెస్ అభ్యర్థిని ఢీకొట్టేందుకు ఎవరైతే సరైన అభ్యర్థి.? ఇలాంటి అంశాలన్నింటినీ పరిశీలించాకే అభ్యర్థిని ఫైనల్ చేయాలని గులాబీ అధిష్టానం భావిస్తోందన్న చర్చ జరుగుతోంది.గత బైపోల్స్ అనుభవాలను కూడా పరిగణనలోకి తీసుకుని..చివరి నిమిషం వరకు అభ్యర్థి ఎంపికపై సర్వేలు, ఫీడ్ బ్యాక్ తీసుకునే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గత రెండు బైపోల్స్‌లోనూ అభ్యర్థి విషయంలో చేసిన పొరపాటు ఈ సారి చేయకూడదనే పట్టుదలతో ఉంది గులాబీదళం. ఎమ్మెల్యేల మృతితో వచ్చిన ఎన్నికలు కావడంతో కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో అనివార్యంగా వారి కుటుంబసభ్యులకే టికెట్ ఇవ్వాల్సి వచ్చిందని..ఈ సారి గెలుపు గుర్రాన్నే ఎంపిక చేసుకునే అవకాశం ఉందని బీఆర్ఎస్ భావిస్తోంది.కేటీఆర్ ఇప్పటికే దానం నాగేందర్ అనర్హతపై స్పందిస్తూ.. ఖైరతాబాద్ ఉపఎన్నికలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలకూ ఇదే గతి పడుతుందన్నారు. దీంతో బీఆర్ఎస్‌కు ఖైరతాబాద్ బైపోల్ కేవలం మరో ఎన్నిక కాదనే చర్చ మొదలైంది. ఖైరతాబాద్‌లో గెలిచి అధికార పార్టీకి, జంపింగ్ ఎమ్మెల్యేలకు ఝలక్ ఇవ్వాలని కసి మీదుందట బీఆర్ఎస్. అందుకే క్యాండిడేట్ సెలక్షన్స్ విషయంలో ఒక్క చిన్న తప్పిదం కూడా చేయకూడదని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు టాక్. ఖైరతాబాద్ బరిలో దిగే గులాబీ అభ్యర్థి ఎవరన్నది నోటిఫికేషన్ వస్తే తప్ప క్లారిటీ వచ్చేలా లేదు.

అన్నీ పార్టీలకు సవాలే...!



హైదరాబాద్, : దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి అనివార్యంగా మారే ఉపఎన్నిక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు కొత్త ఊపిరి పోస్తుందా లేక మరిన్ని రాజకీయ సమస్యల్లోకి నెడుతుందా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పైకి చూస్తే అధికార కాంగ్రెస్‌పై పోరాడేందుకు ఇది ఒక సువర్ణావకాశంలా కనిపించినప్పటికీ, గ్రౌండ్ రియాలిటీ మాత్రం గులాబీ పార్టీకి పెను సవాలును విసురుతోంది. గతంలో పక్కనే ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణం తర్వాత వచ్చిన ఉపఎన్నికలోనూ సెంటిమెంట్, సానుభూతి ఏమాత్రం పనిచేయలేదు. హైదరాబాద్ మహానగర పరిధిలో గ్రామీణ ప్రాంతాల తరహా సాంప్రదాయ రాజకీయాలు, సానుభూతి పవనాలు పనిచేయవన్న విషయం ఆ చేదు ఫలితంతో బీఆర్ఎస్‌కు స్పష్టంగా అర్థమైంది.ఖైరతాబాద్ క్షేత్రస్థాయి సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే ఇక్కడ సంస్థాగతంగా బీఆర్ఎస్ బలం దాదాపు శూన్యమనే చెప్పాలి. గత దశాబ్ద కాలంగా అక్కడ రాజకీయం మొత్తం దానం నాగేందర్ చుట్టూనే తిరిగింది తప్ప, పార్టీకంటూ ప్రత్యేక క్యాడర్ నిర్మాణం బలంగా జరగలేదు. దానంకు నియోజకవర్గంలో ఉన్న బలమైన వ్యక్తిగత అనుచరగణం, స్థానిక బస్తీల్లో ఆయనకున్న వ్యక్తిగత పట్టు కాదనలేని వాస్తవం. దీనికి తోడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఖైరతాబాద్‌లో సంప్రదాయబద్ధంగా ఉన్న పాత ఓటుబ్యాంకు, సంస్థాగత క్యాడర్ తోడవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బలమైన లోకల్ కేడర్, సరైన అభ్యర్థి లేని బీఆర్ఎస్‌కు దానం వ్యక్తిగత బలం, కాంగ్రెస్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎదుర్కొని నిలబడటం కత్తిమీద సామే అవుతుంది.ఒకవేళ ఈ ఉపఎన్నిక జరిగి, అధికార కాంగ్రెస్ పార్టీ దానం నాగేందర్‌ను నిలబెట్టి మళ్లీ గెలిపించుకుంటే.. అది బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మవిశ్వాసాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తనకున్న పట్టు చేజారిపోయిందని, పార్టీ మారిన నేతను కూడా ఓడించలేకపోయామనే బలహీనమైన సంకేతం రాష్ట్రవ్యాప్తంగా వెళ్తుంది. ఇది జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో గులాబీ పార్టీ క్యాడర్‌ను తీవ్ర నైరాశ్యంలోకి నెట్టే ప్రమాదం ఉంది. ప్రత్యర్థి చేతిలో దెబ్బతిని నైతికంగా కుంగిపోవడం కంటే, ఇలాంటి ప్రతికూల సమయంలో ఉపఎన్నికలను ఎదుర్కోవడం పార్టీకి రాజకీయంగా పెద్ద రిస్క్ అనే చెప్పాలి.అందుకే ఈ ఖైరతాబాద్ ఉపఎన్నిక అటు బీఆర్ఎస్‌కు మాత్రమే కాదు, ఇటు అధికార కాంగ్రెస్‌కు కూడా ఒక అన్‌వాంటెడ్ తలనొప్పి లాంటిదే. అధికారంలో ఉండి ఒక్క ఉపఎన్నికలో కూడా తేడా రాకూడదనే ఒత్తిడి కాంగ్రెస్‌పై ఉంటే.. పరువు కాపాడుకోవాల్సిన డూ ఆర్ డై సిట్యువేషన్ బీఆర్ఎస్‌ను వెంటాడుతోంది. గెలిస్తే వచ్చే మైలేజీ కంటే, పోరపాటున ఓడిపోతే ఎదురయ్యే నష్టమే బీఆర్ఎస్‌కు పదిరెట్లు ఎక్కువగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పరిస్థితి కూడా అంతే. అయినా ఉపఎన్నికను రెండు పార్టీలు ఎదుర్కోక తప్పదు.

వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుకు ఫుల్ క్రేజీ



వరంగల్, : తెలంగాణ కాంగ్రెస్‌లో ఏ పోస్టుకు లేనంత క్రేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులకు ఉంటుంది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి.. ఒక లక్కీ పోస్ట్‌గా భావిస్తుంటారు నేతలు. ఎందుకంటే పీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు పనిచేసిన లీడర్లు ఉన్నత స్థానాలకు ఎదుగుతారనే సెంటిమెంట్ ఉంది. ప్రస్తుతం మంచి పొజిషన్‌లో ఉన్న నేతలంతా కూడా తెలంగాణ ఏర్పడిన తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసినవారే. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్ ఇలా అందరూ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదట వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి తర్వాత పీసీసీ చీఫ్‌గా రికార్డ్ స్థాయిలో ఏడేళ్లు పని చేశారు. తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్ అయ్యారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఇక రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి చేపట్టి తర్వాత.. పీసీసీ చీఫ్.. ఆ తర్వాత సీఎం అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ తర్వాత పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలో ఆయనకు కూడా ప్రమోషన్ దక్కబోతుందని ప్రచారం నడుస్తోంది. ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేసిన వారికి తర్వాత లక్కీ ఛాన్స్ ఉంటుందనే బలమైన నమ్మకం ఉండటంతో..ఆశావహుల జాబితా పెరిగిపోతోంది.ప్రపంచ పటాలు పరిశీలించండిముఖ్య నేతలు కూడా తమ వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారట. అయితే, ఈ పోస్టుల నియామకం కోసం పెద్ద కసరత్తే జరుగుతోందట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పోటీ పడుతున్న పలువురు పేర్లపై అభ్యంతరాలు వ్యక్తం చేశారట. దీంతో దాదాపు రెండేళ్లుగా ఈ పదవుల నియామకం పెండింగ్‌లో పడుతూ వచ్చింది. అనేక రకాల చర్చల తర్వాత.. వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే టాక్ బలంగా వినిపిస్తుంది.ప్రస్తుతం ఇంచార్జ్‌గా ఉన్న మీనాక్షి నటరాజన్ లండన్ వెళ్తున్నారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులపై ఆమె హైకమాండ్‌కు రిపోర్ట్ ఇచ్చేశారట. అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అధిష్టానం భావిస్తోందట. రెడ్డి సామాజిక వర్గం నుంచి సీఎం రేవంత్ తన స్నేహితుడు రోహిణ్ రెడ్డి కోసం పట్టు బట్టడంతో.. ఇంచార్జ్ మీనాక్షి కూడా ఓకే చెప్పారట. మైనారిటీ వర్గం నుంచి సీఎం రేవంత్.. తన సన్నిహితుడు ఫహీం ఖురేషి పేరు ప్రతిపాదిస్తే ఇంచార్జ్ మీనాక్షి బ్రేక్ వేశారట. ఈ విషయంలో సీఎం కూడా వెనక్కి తగ్గారట. మైనారిటీ వర్గం నుంచి ఓబేదుల్లా కొత్వాల్ పేరు ఖరారైందట. ఎస్టీ వర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్.. ఎస్సీ వర్గం నుంచి నంవత్ కుమార్ పేర్లను ఫిక్స్ చేశారని అంటున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రచార కమిటీ, మిగిలిన జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్ పోస్టులను కూడా భర్తీ చేయబోతున్నారట. నామినేటెడ్ పోస్టులకు కూడా హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చర్చించుకుంటున్నారు. ఈ నియామకాలన్నింటినీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని భావిస్తున్నారట పార్టీ పెద్దలు. ఈ సారైనా వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు గ్రహణం వీడుతుందో.? మళ్లీ ఏదైనా బ్రేకులు పడుతాయో.? చూడాలి మరి.

ఎరక్కపోయి... ఇరుక్కుపోయిన గులాబీ

దానం భయం వెనుక కథేంటీ..?

హైదరాబాద్, : పార్టీ ఫిరాయింపు ఆరోపణలతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని.. తాను ఫైటర్ నని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని అన్నారు. అంతలోనే ఏం జరిగిందో కానీ, మరుసటి రోజే తనకు న్యాయం చేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. డైరీ నంబరు 58219/2026తో పిటిషన్ దాఖలు చేసిన ఆయన, ఇందులో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ప్రతివాదిగా చేర్చారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పేరా 2(1)(ఎ), ఆర్టికల్ 191(2) కింద తనను అనర్హుడిగా ప్రకటించడం చట్టవిరుద్ధమని దానం నాగేందర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఎమ్మెల్యేల అనర్హత అంశంలో అసెంబ్లీ స్పీకర్ తీసుకునే నిర్ణయాలను కోర్టులు సమీక్షించడానికి వీలులేదని దానం నాగేందర్ ప్రధాన వాదన. ఒకవేళ సభ లోపల సభ్యుడి (ఎమ్మెల్యే) వ్యవహార శైలి ఆధారంగానే స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ వెలుపల సభ్యుడి ప్రవర్తన లేదా ఇతర పార్టీ తరఫున పోటీ చేశారనే ఫిర్యాదులు స్పీకర్ పరిధిలోకి రావన్నారు. ఈ విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయమని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఆర్టికల్ 226 కింద హైకోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడం సరికాదని తన పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, అలాగే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. కేవలం మెడలో మూడరంగుల కండువా వేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్లు భావించకూడదన్నారు. కాగా, ఈ పిటిషన్‌పై తమ వాదనలు విన్నాకే తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. తన పిటిషన్‌ను సాధ్యమైనంత త్వరగా మెన్షన్ చేసి అత్యవసర విచారణ కోరాలని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు కోరారు.హైకోర్టు తీర్పుపై తొలుత ఉపఎన్నికకే తాను సిద్ధమని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానన్న దానం నాగేందర్, అంతలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇటీవల ఇళ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా ఎమ్మెల్యే లేకుండానే చేయడం, తమకు సరిగ్గా విలువ ఇవ్వడం లేదని.. అదే సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు అయితే అధికారులు ఉ×చ్చ పోసుకుంటున్నారని అసెంబ్లీలో వ్యాఖ్యానించడం తెలిసిందే. ఇటు బీఆర్ఎస్ ఎలాగూ సీటు ఇవ్వదు. అటు కాంగ్రెస్ లోనూ జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్‌కు ఎదురైన పరిస్థితే ఖైరతాబాద్‌లో తనకు ఎదురవుతుందని దానం భావించారని వినిపిస్తోంది. బై ఎలక్షన్ వచ్చినా కాంగ్రెస్ తనకే బీ ఫారమ్ ఇస్తుందని నమ్మకం లేకపోవడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారన్న చర్చ ఊపందుకుంది.పలుమార్లు పార్టీలు మారిన దానం, గతంలో ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ బీఆర్ఎస్‌ను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే, ఉపఎన్నికల్లో తనకు మద్దతు లభిస్తుందో లేదోనన్న ఆందోళనతో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారని ప్రచారం జరుగుతోంది.

హైదరాబాద్, : రాజకీయాల్లో ప్రత్యర్థిని ఇరుకున పెట్టేందుకు వేసే ప్రతి వ్యూహం ఆచితూచి ఉండాలి. ఏమాత్రం గురి తప్పినా లేదా మన రికార్డుల్లోనే లోపాలున్నా.. అది కాస్తా రివర్స్ అయి స్వయంకృతాపరాధంగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి పరిస్థితి అచ్చం చెట్టు కొట్టి నెత్తిన వేసుకున్నట్లే తయారైంది. రిజిస్ట్రేషన్ల శాఖలో నిషేధిత జాబితా అంశాన్ని పట్టుకుని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడ్డాయంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం భావించింది. దాదాపు కోటి ఎకరాలకు పైగా భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని తీవ్రస్థాయి ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టాలని చూసింది.ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని వేసిన ఎత్తుగడ చివరకు తమ మెడకే చుట్టుకున్నట్లయింది గులాబీ పార్టీ పరిస్థితి. సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్ల శాఖలో సెక్షన్ 22ఏ కింద నమోదైన కొన్ని భూముల సమస్యను పట్టుకుని, కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజావ్యతిరేకతను మూటగట్టాలని బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రభుత్వం ప్రజల ఆస్తులను లాక్కుంటోందంటూ క్షేత్రస్థాయిలో భయాందోళనలు సృష్టించేందుకు పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకొచ్చాయి. అయితే, ప్రభుత్వం ఎదురుదాడి చేయకుండా అత్యంత వేగంగా స్పందించడంతో బీఆర్ఎస్ వేసిన తొలి అడుగులోనే పట్టు తప్పింది.సాంకేతిక లోపం వల్ల కొద్దిమంది రైతులు, భూయజమానులకు మాత్రమే ఈ ఇబ్బంది ఎదురైందని గుర్తించిన రేవంత్ రెడ్డి సర్కార్, ఏమాత్రం మొండిపట్టుకు పోకుండా బహిరంగంగా వివరణ ఇచ్చింది. సంబంధిత శాఖ మంత్రి ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తూ, రికార్డులను వెంటనే సరిచేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రోజుల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కావడంతో రైతులు, సామాన్యుల్లో ఆందోళన సద

ఒక్కో రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా



పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4-6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు.

మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది.

అరటి పండును అలుసుగా చూడొద్దు..!



అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండు తినడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉండటంతో బరువు పెరగదు. పొటాషియం అధికంగా ఉండి గుండె ఆరోగ్యానికి మంచిది. మనసు హాయిగా ఉండేలా సీరోటోనిన్ పెరుగుతుంది.

కండరాలకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. రోజూ అరటిపండు తినడం పూర్తిగా ఆరోగ్యానికి మంచిది. అనేక పోషకాలతో నిండిన అరటిపండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో మీకు తెలుసా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండులోని ఫైబర్, చక్కెర రక్తంలో కలిసే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం అనే రెండు ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

చలికాలం స్నానం మానేస్తే ఏం జరుగుతుంది..?

చలికాలంలో స్నానం మానేయాలా? చల్లని వాతావరణం వల్ల చాలామంది స్నానం చేయలేకపోతున్నారు. స్నానం చేయకపోతే అలర్జీలు, దుర్వాసన వస్తాయని కొందరు, అతిగా చేస్తే సహజ నూనెలు పోయి చర్మం పొడిబారుతుందని నిపుణులు చెబుతున్నారు. స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందనే వాదన జంతువులపై చేసిన పరిశోధనలే కానీ, మానవులకు వర్తించదని స్పష్టం చేశారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే.. చలికాలంలో స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందని చెబుతూ ఓ పరిశోధన వార్త గతంలో సోషల్ మీడియాలో వైరల్ మారింది. దీని ప్రకారం శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుందని, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుందని చెబుతున్నారు. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు.



చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు వుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు.మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అయితే అతిగా స్నానం చేయడం వల్ల చర్మంలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని సహజ రక్షణ, కానీ పూర్తిగా స్నానం చేయకపోవడం పరిశుభ్రత సమస్యలు ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని తెలిపారు.

మెంతులు.. ఆరోగ్యానికి అద్భుతం కానీ!



మెంతులు తెలుగు ఇంటి వంటల్లో దాదాపు తప్పనిసరి పదార్థం. జీర్ణక్రియ మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం, జుట్టు ఆరోగ్యం, చర్మ సౌందర్యం – ఇలా అనేక ఆయుర్వేద గుణాలకు ప్రసిద్ధి చెందిన ఈ చిన్న గింజలు రోజువారీ ఆహారంలో భాగమే. కానీ ఇటీవలి అధ్యయనాలు, నిపుణుల హెచ్చరికలు ఈ మెంతుల వాడకం గురించి కొత్త కోణాన్ని చూపుతున్నాయి. గర్భిణీ స్త్రీలు మెంతులను అధికంగా తీసుకుంటే గర్భస్థ శిశువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి త్రైమాసంలో మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి అకాల గర్భస్రావం రిస్క్‌ను పెంచుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, అతి తక్కువ సందర్భాలలో అరుదైన జన్యు వ్యాధి అయిన మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ బిడ్డకు వచ్చే ప్రమాదం కూడా లేదని అనిపించదు. ఇక రొమ్ము క్యాన్సర్ ఉన్న లేదా రిస్క్‌లో ఉన్న మహిళల విషయంలో మెంతులు మరింత జాగ్రత్త అవసరం చేస్తాయి. మెంతుల్లో ఫైటోఈస్ట్రోజెన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను అనుకరిస్తాయి.

ఒకే ఒక్క సినిమా నా జీవితాన్ని మార్చేసింది..



కోలీవుడ్‌లో నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ అనిష్మా అనిల్ కుమార్. 'యూత్', 'సిరాయ్' వంటి సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకున్న ఈ అమ్మడు, ప్రస్తుతం దర్శకుడు అమీర్ కాంబినేషన్‌లో 'మకాలి' అనే చిత్రంలో నటిస్తోంది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే బలమైన అనుబంధం, ఎమోషన్స్ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఇటీవల పూర్తి కాగా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనిష్మా, తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంటూ తమిళ భాషపై ఉన్న ప్రేమను బయటపెట్టారు. చిన్నప్పుడు వాళ్ల అమ్మ వేరే జిల్లాలో ఉద్యోగం చేయడం వల్ల ఇంట్లో తండ్రీకూతుళ్లు ఇద్దరే ఉండేవాళ్లమని, అర్ధరాత్రి దాటిన తర్వాత రాత్రి 2 గంటల సమయంలో నాన్నతో కలిసి సినిమాలు చూసేదాన్ని అని తెలిపారు.

అలా విజయ్ నటించిన 'గిల్లి', 'అళగియ తమిళ్ మగన్' వంటి సినిమాలు చూడటం, తమిళ పాటలు వినడం వల్ల ఆ భాషపై బాగా ఆసక్తి పెరిగిందని వెల్లడించారు. అలా సినిమాలు చూస్తూ చూస్తూనే తాను ఒకటో తరగతిలోనే తమిళం చదవడం, రాయడం నేర్చుకున్నానని తెలిపారు. 'అళగియ తమిళ్ మగన్' సినిమాలో ఒక క్యారెక్టర్ తన పేరు గురు, స్వస్థలం గురువాయూర్ అని చెప్పే సీన్ ఉంటుందని గుర్తుచేశారు. దాంతో ఇన్స్పైర్ అయి తాను కూడా తన స్వస్థలం 'కట్టకడై' అని రాయడం ప్రాక్టీస్ చేశానని చెప్పారు. సినిమా తన జీవితాన్నే మార్చేసిందని.. ఒక భాషపై అమితమైన ప్రేమ కలిగిందని, దాని వల్లే తనకు తమిళం అంటే ఎంతో ఇష్టం ఏర్పడిందని తెలిపారు. ఇప్పుడు ఆ భాష నిజంగానే తన లైఫ్‌లో ఒక పార్ట్ అయిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు.

షూటింగ్ కంప్లీట్ చేసుకున్న అనన్య నాగళ్ల 'లీసా'



విలక్షణమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'లీసా'. ఓం సాయిరామ్ ఆర్ట్స్, ఐరాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వెంకట్ దుగ్గిరెడ్డి, రామకృష్ణ ఐల సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీతో జవహర్ పవార్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని విధంగా రెండు భిన్నమైన జోనర్లను సరికొత్త పద్ధతిలో మేళవించి రూపొందిస్తున్న ఈ సినిమాకు 'ఎస్సార్ కళ్యాణమండపం' దర్శకుడు శ్రీధర్ గాదె ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. అంతే కాకుండా.. ఈ సినిమాకు 'మెలోడీ బ్రహ్మ' మణిశర్మ సంగీతం అందించడం విశేషం. ఇదిలా ఉంటే.. ఇటీవలే 'లీసా' షూటింగ్ విజయవంతంగా పూర్తి కాగా.. సినిమా రిలీజ్‌పై అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'మా సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చూసిన రషెస్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి, చిత్ర బృందం మొత్తం ఔట్‌పుట్ పట్ల ఎంతో నమ్మకంతో ఉంది. ఇది ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది.

సినిమా మేకింగ్, అనన్య నాగళ్ల అద్భుతమైన నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని నవంబర్ నెలలో సినిమాను ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.

టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతున్న 'ప్రేమలు' బ్యూటీ



'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారి అన్ని ఇండస్ట్రీల్లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది యంగ్ బ్యూటీ మమితా బైజు. ఈ మలయాళ ముద్దుగుమ్మ తన క్యూట్ లుక్స్, యాక్టింగ్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది. ఆ తర్వాత తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకోవడమే కాకుండా బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటూ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతోంది. ఇటీవల ఈ అమ్మడు నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్, జన నాయగన్, బెత్లెహెం కుటుంబ యూనిట్ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి
విజయాన్ని సాధించి సరికొత్త రికార్డులు సృష్టించాయి. ఇలా వరుస విజయాలతో తమిళంలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న మమిత, తెలుగు సినిమాతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి.

అదీ కూడా తన మొదటి తెలుగు సినిమాలోనే ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశాన్ని దక్కించుకుందనే వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'వారణాసి' షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు.. తన తదుపరి అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో మమితను హీరోయిన్‌గా ఎంపిక చేసే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నట్లు టాక్. ఒకవేళ ఇదే నిజమైతే మమితా బైజు కెరీర్‌కి తెలుగులో ఇది ఊహించని బిగ్ ఆఫర్ అని చెప్పవచ్చు. సూపర్ స్టార్ పక్కన నటిస్తే టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా స్థిరపడటం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ క్రేజీ కాంబినేషన్ న్యూస్ విన్న మహేష్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ మాత్రం ఎగ్జైట్‌మెంట్‌తో ఈ కాంబో ఓకే అయితే బాగుండు అని కోరుకుంటున్నారు.

మాతోపాటు మీరు ఎంజాయ్ చేస్తారు.....



రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'టార్టాయిస్'. అమృత చౌదరి, అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీని ఎస్ కే గోల్డెన్ ఆర్ట్స్, ప్రశ్వీత ఎంటర్టైన్మెంట్, ఎన్ వీ ఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై విజయ్ చౌదరి, శశిధర్ నల్ల, రామిశెట్టి రాంబాబు నిర్మిస్తున్నారు. సస్పెన్స్, డ్రామా కలిసిన ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రిత్విక్ కుమార్ రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టినీ ఆకర్షించగా.. తాజాగా 'నీ పరిచయం..' పాటను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com